వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 156 విశాఖపట్నం, 31 మార్చి 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

విలేకరులు కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు దిగువ తెలిపిన ప్రాంతములలో విలేకరులు కావలెను.
గాజువాక, పాయకరావుపేట, కోటవురట్ల, నర్సీపట్నం, అడ్డురోడ్డు, తాళ్లపాలెం, ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి, ఆనందపురం, తగరపువలస, విజయనగరం, శ్రీకాకుళం రూరల్.
సంప్రదించండి : 9393949345, 7013785256

## కేంద్ర మంత్రులతో విపులంగా చర్చించిన జగన్



**ఢిల్లీ/తాడేపల్లి:** అంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఢిల్లీ పర్యటన ముగిసింది. తన పర్యటనలో భాగంగా ఏపీకి సంబంధించిన పలు కీలకాంశాలను కేంద్రానికి నివేదించారు సీఎం జగన్. కేంద్రం మంత్రులతో.. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలతో పాటు ఏపీకీ రావాల్సిన నిధులు, బకాయిలపైనా ఆయన చర్చించారు.

ఢిల్లీ పర్యటనలో భాగంగా.. ఇవాళ ఉదయం కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి సీఎం జగన్ భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

**ఆర్థిక మంత్రితో సీఎం జగన్ చర్చించిన అంశాలివే..**

ఉపాధి హామీ పనులకు సంబంధించి రాష్ట్రానికి ఇవ్వాల్సిన బకాయిలు సుమారు రూ.2,500 కోట్లు ఉన్నాయని, వెంటనే ఈ డబ్బు మంజూరుచేయాలి.

రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం తప్పులేకున్నా... రుణాలపై కేంద్రం ఆంక్షలు విధించడం సరికాదు. నిబంధనల ప్రకారం ఇచ్చిన రుణ పరిమితిని కూడా తగ్గించారు. 2021-22లో రూ.42,472 కోట్ల రుణపరిమితి కల్పించి, తదుపరి కాలంలో రూ.17,923 కోట్లుకు కుదించారు. ఈ విషయంలో సానుకూల నిర్ణయం తీసుకోవాలి.

తెలంగాణ డిస్కంల నుంచి ఏపీ జెన్‌కోకు, 2014 జూన్ నుంచి 2017 జూన్ వరకూ సరఫరాచేసిన విద్యుత్తుకు సంబంధించి రూ.7,058 కోట్లు రావాల్సి ఉంది. బకాయిలను వెంటనే ఇప్పించండి.

2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్రానికి రీసోర్స్ గ్యాప్ ఫండింగ్ కింద రూ.36,625 కోట్ల రూపాయలు పెండింగులో ఉన్నాయి. వాటిని విడుదల చేసేలా చూడండి.

పోలవరం ప్రాజెక్టును వేగవంతంగా ముందుకు తీసుకెళ్లడానికి అడహాక్ గా రూ.10 వేల కోట్లు మంజూరుచేయాలి.

పోలవరం డయాఫ్రమ్‌వాల్ ప్రాంతంలో చేయాల్సిన మరమ్మతులకు దాదాపు రూ.2, 020 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంది. వెంటనే ఈ నిధులు విడుదల చేయాలి.

పోలవరం ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా ఖర్చుచేసిన రూ.2, 600.74 కోట్ల రూపాయలను సత్వరమే రీయింబర్స్ అయ్యేలా చూడాలి.

పోలవరం ప్రాజెక్టు అంచనాలను టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ రూ. 55,548 కోట్లుగా నిర్ధారించింది. దీనికి వెంటనే ఆమోదం తెలపాలి. దీంతోపాటు ప్రాజెక్టుకు సంబంధించి ఇతరత్రా అంశాలను చర్చించారు సీఎం జగన్.

రాష్ట్ర విభజన సమయంలో ప్రత్యేక హెూదా ఇస్తామంటూ పార్లమెంటు సాక్షిగా కేంద్రం హామీ ఇచ్చిందని, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారాయన.

ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో ఏపీ సీఎం వైఎస్ జగన్ అరగంట భేటీ అయ్యారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారాయన.

**హెూం మంత్రి అమిత్ షాకి సీఎం జగన్**



**నివేదించిన కీలక అంశాలు..**

విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్టపోయింది. అశాస్త్రీయ విభజన కారణంగా ఆర్థికంగా, ఆదాయాలపరంగా, అభివృద్ధి పరంగా, వివిధ సంస్థల రూపేణా తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ నష్టాలనుంచి కాపాడేందుకు, రక్షణగా విభజన చట్టంలో కేంద్రం ప్రభుత్వం కొన్ని హామీలు ఇచ్చింది. పార్లమెంటు సాక్షిగా కూడా ఈ హామీలు ఇచ్చింది. విభజన జరిగి 9 సంవత్సరాలు కావొస్తున్నా రాష్ట్రానికి నెరవేర్చాల్సిన అనేక అంశాలు ఇంకా పెండింగులోనే ఉన్నాయి. వీటిపై వెంటనే దృష్టిసారించమని కోరుతున్నాను.

పోలవరం ప్రాజెక్టును మరింత వేగవంతంగా ముందుకు తీసుకెళ్లడానికి అడహాక్‌గా రూ.10 వేల కోట్లు మంజూరుచేయాలని కోరుతున్నాను.

అనూహ్య వరదల కారణంగా డయాఫ్రంవాల్ దెబ్బతింది. డయాఫ్రంవాల్ ప్రాంతంలో చేయాల్సిన మరమ్మతులకు దాదాపు రూ.2020 కోట్లు ఖర్చు చేయాల్సి ఉందని డీడీఆర్ఎంపీ అంచనావేసింది. ఈ డబ్బును వెంటనే విడుదలచేయాలని విజ్ఞప్తిచేస్తున్నాను.

(మిగతా 2లో)

## వారిజ ఆశ్రమం లో వైభవంగా శ్రీసీతారామ కళ్యాణం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ - భీమిలి బీచ్ రోడ్ లో గల వారిజ అశ్రమం లో ( చిన్న జీయర్ స్వామి వారి వేద పాఠశాల) లో గురువారం శ్రీ సీతారామ కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించినట్టు ఆశ్రమ ఋగ్వేద వేద పండితులు ముడుంబై శ్రీకాంత్ తెలియచేసారు. ఆశ్రమం లోని శ్రీ లక్ష్మి హయగ్రీవ మందిరం ప్రాంగణంలోని వేదిక పై వేద పండితులు, విద్యార్థుల నిర్వహణలో కళ్యాణం నిర్వహించడం జాగిరిందని తెలిపారు.

ఆరాధనలు అనంతరం శ్రీ సీతారాములను వేంచేపు చేసి, శ్రీరామ వైభవాన్ని వివరిస్తూ, సామాన్య మానవునిగా ఈ లోకంలో సంచరించి, యుగయుగాలకూ మార్గదర్శిగా నిలిచినా శ్రీరామచంద్రుడు నేటికీ మానవాళికి ఆదర్శం అన్నారు.

**అద్భుతం ఆనందకరం మాలా పరివర్తనం...**

కల్యాణ ఘట్టం లో విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, సర్వదేవతా ఆవాహన, అనంతరం, సీతా, రాముల వంశ వైభవం వివరిస్తూ, ప్రవర ను తెలియచేసారు. అనంతరం, మాంగళ్య ధారణ, తదుపరి వారణమాయిరం క్రీడా లో కొబ్బరికాయలను ద్రోలించే క్రియ అకట్టుకుంది. అత్యంత వైభవంగా జరిగిన కల్యాణ ఘట్టం లో భక్తులందరూ జయజయ ధ్వానాలు చేస్తుండగా మాలా పరివర్తనం ఘట్టం నిర్వహించారు. వేద పండితులు ముడుంబై శ్రీకాంత్, సంతోష్,

(మిగతా 2లో)

## విశాఖ శ్రీ శారదాపీఠంలో శ్రీరామనవమి వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ శ్రీ శారదాపీఠంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణం కమనీయంగా సాగింది. పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు వేడుకల్లో పాల్గొన్నారు. భక్తులతో కలిసి కళ్యాణ ఘట్టాన్ని తిలకించారు. అనంతరం స్వరూపానందేంద్ర స్వామి సీతారాములకు విశేష పూజలు చేశారు. రాజోపచారాలు నిర్వహించి మహా మంగళ హారతులిచ్చారు. కళ్యాణానంతరం భక్తులకు పానకం అందజేశారు.

## వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణ మహెూత్సవం

**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సింహాచలం కొండ దిగువన కొలువున్న శ్రీ సీతారాముల ఆలయంలో స్వామివారి కల్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ శ్రీ సీతారాముల కళ్యాణం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారికి

ప్రత్యేక పూజలు నిర్వహించారు.దీనిలో భాగంగానే సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్ట్ లు ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీను బాబు దంపతులు స్వామివారి కల్యాణ మహెూత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగాశ్రీను బాబు దంపతులు స్వామి.అమ్మవారికి నూతన వస్త్రాలు సమర్పించారు వేద పండితులు అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి తీర్థప్రసాదాలను ఇచ్చారు .అనంతరం శ్రీను బాబు మాట్లాడుతూ

(మిగతా 2లో)

## విశాఖలో రెండు రోజుల పాటు మంత్రి మేరుగు నాగార్జున పర్యటన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున నేడు, రేపు విశాఖలో పర్యటించనున్నారు. 31వ తేదీ శుక్రవారం ఉదయం సర్క్యూట్ హౌస్ కు మంత్రి చేరుకుంటారు. అక్కడి నంచి అనకాపల్లి జిల్లా యలమంచిలి సమీపంలోని కొక్కిరాయిపల్లి కి చేరుకొని అక్కడ ఉన్న ఎస్సీ గురుకుల పాఠశాలను సందర్శిస్తారు. ఆ తర్వాత నక్కపల్లి కి చేరుకొని అక్కడున్న ఎస్సీ కార్పొరేషన్ భూమిని పరిశీలిస్తారు. అలాగే నక్కపల్లిలో ఉన్న ఎస్సీ గురుకుల పాఠశాలను కూడా తనిఖీ చేస్తారు. రాత్రికి దసపల్లా హెూటల్ కు చేరుకొని బసచేస్తారు. 1వ తేదీ శనివారం ఉదయం సర్క్యూట్ హౌస్ కు చేరుకొని అక్కడి నంచి ఆనందపురం వెళ్లి, ఆనందపురంలో

(మిగతా 2లో)

## జీ20 సదస్సు పేరిట జీవీఎంసీ నిధుల దుర్వినియోగం: పీతల

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అత్యంత ప్రతిష్టాత్మక జీ 20 సదస్సు పేరిట మహావిశాఖ నగరపాలక సంస్థ అధికారులు కోట్ల రూపాయల ప్రజాధనాన్ని పెద్ద ఎత్తున దుర్వినియోగం చేశారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆరోపించారు. ఈ మేరకు గురువారం మధ్యాహ్నం తెన్నేటి పార్క్ సమీపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాధారణంగా 10 రూపాయల ఖర్చు అయ్యే పనిని వెయ్యి రూపాయల పనిగా చూపించి షార్ట్ టెండర్ లో పేరిట కోట్ల దుర్వినియోగానికి పాల్పడ్డారని తెలిపారు. గతంలో వేసిన రోడ్ల లోనే కొత్త గా వేసి నట్టు ,గతంలో పూసిన రంగుల పైన తిరిగి రంగులు పూసి నట్టు చూపి కోట్ల రూపాయలను కొల్లగొట్టారు. సదస్సు పేరిట మొత్తం విశాఖ నగరాన్ని మౌలిక సదుపాయాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు వచ్చిన అవకాశాన్ని జీవీఎంసీ పాలక పెద్దలు, అధికారులు దుర్వినియోగం చేశారు. పనుల్ని కేవలం జాతీయ రహదారికి బీచ్ రోడ్డుకే పరిమితం చేశారు. హడావుడి పనుల పేరిట టెండర్ నిబంధనలను పాటించకుండా, ఎటువంటి ఆడిట్ లేకుండా కోట్ల రూపాయలను కొల్లగొట్టారు. జీవీఎంసీ అధికారులు దుర్వినియోగానికి బీచ్ రోడ్ లో తెన్నేటి పార్క్, సీత కొండల దగ్గర జరిగిన పెయింటింగ్ పనులు చిన్న ఉదాహరణ. ఈ రెండు చోట్ల సాధారణ పెయింటింగ్ పనులకు 30 లక్షల రూపాయలతో టెండర్ పిలిచిన అధికారులు నిజానికి అక్కడ రెండు లక్షల రూపాయల పనులే చేశారు. నగరంలో మిగిలిన ప్రాంతాల్లో పెయింటింగ్ కు మీటర్కు 500 రూపాయలు ఖర్చు చేస్తున్న జీవీఎంసీ, తెన్నేటి పార్కు వద్ద సాధారణ పెయింటింగ్ పనులకు మీటర్కు లక్షన్నర వెచ్చించింది. పులి తల ,రెక్కలు విప్పిన గద్ద సింహం తల వంటి చిన్న సాధారణ బొమ్మలు వేసేందుకు తెన్నేటి పార్క్ దగ్గర 12.30 లక్షల ఖర్చు చేయడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. కేవలం 8 చిన్న చిన్న బొమ్మలకు 12 లక్షలు వెచ్చించారంటే జీవీఎంసీలో అవినీతి జీ 20 పేరిట ఎంత భారీగా జరిగిందో ఊహించవచ్చు. పదివేల రూపాయలతో పది పెయింట్ డబ్బాలు కొనిచ్చి ఏదైనా పాఠశాల విద్యార్థులకు పెయింటింగ్ పోటీలు పెడితే ఇక్కడ అంతకంటే అద్భుతమైన చిత్రాల వచ్చేవి. అందుకు విరుద్ధంగా కేవలం లక్షల రూపాయలను తినేయాలని తలంపుతో మసిపూసి మారేడు కాయను చేశారు. ఒక్కో సింహం, పులి తల పెయింటింగ్ ఖర్చు లక్షన్నర అంటే పేరు మోసిన పెయింటర్ లే ఆశ్చర్యపోతున్నారు. పక్కనే ఉన్న సీతకొండ దగ్గర వేసిన ఐదు బొమ్మల ఖరీదు 16 లక్షల రూపాయలు అంటే ఎవరికైనా ఆశ్చర్యం వేయకమానదు. ఎటువంటి సృజనాత్మకత లేని మామూలు పెయింట్తో వేసే సాధారణ బొమ్మలకు ఇంత వెచ్చించటం జీవీఎంసీ అధికారుల అత్యాశకు ,అవినీతికి నిదర్శనం. జీవీఎంసీ పాలక పక్షపెద్దలు కూడా ఈ పనులను సమీక్షించకుండా గుడ్డిగా ఆమోదించేసి తమ వంతు వాటాలతో నగరానికి తీరని ద్రోహం చేస్తున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించి మహావిశాఖ నగరపాలక సంస్థ, ఏపీ అర్బన్ గ్రీన్ సంస్థల ద్వారా చేసిన 150 కోట్ల రూపాయల ఖర్చు పై క్షుణ్ణంగా సమీక్ష జరపాలి. ఈ పనులన్నింటిపైన నిశితంగా థర్డ్ పార్టీ ఆడిట్ నిర్వహించి అవినీతి అక్రమాలను వెలికి తీయాలి. బాధ్యులైన అధికారులపై పరంగా చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో విశాఖ నగర పాలక సంస్థ పాలకవర్గం అధికారుల కారణంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెడ్డ పేరు వచ్చే ప్రమాదం ఉంది. జి20 సదస్సు జరుగుతుందని ముందు తెలిసినా చివరి నిమిషం వరకు స్పందించకుండా షార్ట్ టెండర్ల పేరిట కోట్ల రూపాయల నిధులు దుర్వినియోగం చేసిన వారందరి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. నగరపాలక

(మిగతా 2లో)

## స్వాస్థ్య సురక్ష పథకం పనితీరుపై ఎంపీ నిరంజన్ బిషీ ప్రశ్న





భారతదేశంలో ప్రధాన మంత్రి స్వాస్థ్య సురక్ష యోజన (PMSSY) పనితీరు గురించి ఎంపీ నిరంజన్ బిషి రాజ్యసభలో అడిగారు.

ప్రధాన మంత్రి స్వాస్థ్య సురక్ష యోజన (PMSSY) ప్రారంభించినప్పటి నుండి దాని లక్ష్యాన్ని సాధించగలిగినందున నిరంజన్ బిషి పార్లమెంటు సభ్యుడు తెలుసుకోవాలనుకున్నారు మరియు నిధుల కేటాయింపు తగినంతగా ఉందా మరియు బడ్జెట్ యొక్క వివరణాత్మక వినియోగంబీ మరియు అలా అయితే, దాని వివరాలు? ఈ నేపథ్యంలో - ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖలో రాష్ట్ర మంత్రి డాక్టర్ అని నక్షత్రం లేని ప్రశ్నకు భారతి ప్రవీణ్ పవార్ సమాధానమిచ్చారు.

ప్రధాన్ మంత్రి స్వాస్థ్య సురక్ష యోజన (PMSSY) దేశంలోని వెనుకబడిన ప్రాంతాలలో వైద్య విద్య, పరిశోధన మరియు క్లినికల్ కేర్‌లలో తృతీయ ఆరోగ్య సంరక్షణ సామర్థ్యాన్ని సృష్టిస్తుంది. సరసమైన/విశ్వసనీయమైన తృతీయ ఆరోగ్య సంరక్షణ సేవల లభ్యతలో ప్రాంతీయ అసమతుల్యతలను సరిదిద్దడం మరియు దేశంలో నాణ్యమైన వైద్య విద్య కోసం సౌకర్యాలను పెంపొందించడం దీని లక్ష్యం. PMSSY రెండు భాగాలను కలిగి ఉంది.

అది ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (AIIMS) ఏర్పాటు మరియు ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలలు/సంస్థలను దశలవారీగా అప్‌గ్రేడ్ చేయడం. ఈ పథకం కింద 22 ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (AIIMS) ఏర్పాటు మరియు 75 ప్రభుత్వ వైద్య కళాశాలలు/సంస్థల అప్‌గ్రేడేషన్ చేపట్టబడింది.

(బి) & (సి): గత ఆరేళ్లలో దేశవ్యాప్తంగా ప్రధాన మంత్రి స్వాస్థ్య సురక్ష యోజన (పిఎంఎస్ఎస్‌వై) కింద కేటాయించిన మరియు విడుదల చేసిన నిధుల వివరాలు. ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమం ఇచ్చిన వివరణాత్మక సమాధానంపై ఎంపి శ్రీ బిషి సంతోషం వ్యక్తం చేశారు మంత్రి.

## శ్రీరామనవమి వేడుకల్లో మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా స్థానిక పూడిమడక రోడ్ లో ఉన్న రామాలయంలో నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణ మహెూత్సవానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయం నిర్వహకులు మల్ల జగన్ మంత్రికి సాద ర స్వాగతం పలికారు. మంత్రి అమర్నాథ్ తో పాటు ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, వైకాపా అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు, 83వ వార్డు ఇంచార్జ్ జాజుల రమేష్, వైకాపా సీనియర్ నేత కొణతాల మురళీకృష్ణ, గైపురి రాజు, దాడి భోగలింగం తదితరులు పాల్గొన్నారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### కేంద్ర మంత్రులతో విపులంగా చర్చించిన జగన్

రాష్ట్ర ప్రభుత్వం సొంత ఖజానానుంచి రూ.2,600.74 కోట్ల రూపాయలు ఖర్చుచేసింది. గడచిన రెండు సంవత్సరాలుగా ఇవి పెండింగ్‌లో ఉన్నాయి. వెంటనే చెల్లించాల్సిందిగా ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను.

పోలవరం ప్రాజెక్టు అంచనాలను టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ రూ. 55,548 కోట్లుగా నిర్ధారించింది. ఈ మొత్తానికి వెంటనే ఆమోదం తెలపాలని కోరుతున్నాను.

తాగునీటి సరఫరా అంశాన్నికూడా పోలవరం ప్రాజెక్టులో భాగంగా చూడాలని, ప్రాజెక్టు నిర్మాణంలో కాంపొనెంట్‌వారీ నిబంధనలను సడలించాలని విజ్ఞప్తిచేస్తున్నాను.

పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులకు వీలైనంత త్వరగా పరిహారం ఇవ్వాలని విజ్ఞప్తిచేస్తున్నాను. డీబీటీ పద్ధతిలో ముంపు బాధితులకు ఈ సహాయం అదిస్తే జాప్యాన్ని నివారించవచ్చు.

2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్రానికి రీసోర్స్ గ్యాప్ ఫండింగ్ కింద రూ.36,625 కోట్ల రూపాయలు పెండింగులో ఉన్నాయి. ఈ నిధులను వెంటనే విడుదలయ్యేలా చూడాలని కోరుతున్నారు.

రాష్ట్రంలో ఈ ప్రభుత్వం కన్నా ముందున్న ప్రభుత్వం పరిమితికి మించి రుణాలు వాడుకుందన్న కారణంతో ఇప్పుడు ఆంక్షలు విధించారు. నిబంధనలు ప్రకారం ఇచ్చిన రుణ పరిమితిని కూడా తగ్గించారు. 2021-22లో రూ.42,472 కోట్ల రుణపరిమితి కల్పించి, తదుపరి కాలంలో రూ.17,923 కోట్లు తగ్గించారు. ఈ విషయంలో సానుకూల నిర్ణయం తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తిచేస్తున్నాను.

తెలంగాణ డిస్కంల నుంచి ఏపీ జెన్‌కోకు, 2014 జూన్ నుంచి 2017 జూన్ వరకూ సరఫరాచేసిన విద్యుత్తుకు సంబంధించి రూ.7,058 కోట్లు రావాల్సి ఉంది. వీటిని వెంటనే ఇప్పించాల్సిందిగా కోరుతున్నాను.

జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్ధిదారుల ఎంపికలో హేతు బద్ధత పాటించకపోవడం వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోంది. పీఎంజీకేఏవై కార్యక్రమం కిందకు రాని, రూ.56లక్షల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా రేషన్ ఇవ్వడంవల్ల దాదాపు రూ.5,527 కోట్ల భారాన్ని మోయాల్సి వస్తోంది. ఈ విషయంలోఆంధ్రప్రదేశ్ చేసిన విజ్ఞప్తి సరైనదేనని నీతి ఆయోగ్ కూడా నిర్ణయించిన నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కేంద్రం ప్రభుత్వం నెలకు వినియోగించని రేషన్ దాదాపు 3లక్షల టన్నులు ఉంటుంది. ఇందులో 77వేల టన్నులు రాష్ట్రానికి కేటాయిస్తే సరిపోతుంది. దీనిపై దృష్టిపెట్టాలని కోరుతున్నాను.

రాష్ట్ర విభజన సమయంలో ప్రత్యేక హోదా ఇస్తామంటూ పార్లమెంటు సాక్షిగా కేంద్రం హామీ ఇచ్చింది. దీనివల్ల రాష్ట్రానికి గ్రాంట్లు, పన్ను రాయితీలు లభిస్తాయి.ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వానికి మేలు జరుగుతుంది. పెద్ద ఎత్తన పరిశ్రమలు రావడమేకాకుండా, సేవారంగం విస్తరిస్తుంది. స్వయం శక్తి దిశగా రాష్ట్రం అడుగులేసేందుకు తోడ్పడుతుంది. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని విజ్ఞప్తిచేస్తున్నాను.

కొత్తగా కేంద్రం మంజూరుచేసిన మూడు మెడికల్ కాలేజీలతో కలిపి మొత్తంగా రాష్ట్రంలో 14 మాత్రమే ఉన్నాయి. మిగిలిన 12 కాలేజీలకు వీలైనంత త్వరగా అనుమతులు మంజూరుచేయాలని కోరుతున్నాను. ఈ కాలేజీలకు సంబంధించిన పనులు అత్యంత వేగంగా ముందుకు సాగుతున్నాయి. వీటికి సంబంధించి కేంద్రం తగిన విధంగా సహాయపడాలని విజ్ఞప్తిచేస్తున్నాను.

### వారిజ ఆశ్రమం లో వైభవంగా శ్రీసీతారామ కళ్యాణం

ఆలయ అర్చకులు రాజేష్ తదితర వైదిక స్వాములు, వేద విద్యార్థులు పాల్గొని, పూమాలలతో నృత్యాలు చేయడం మొత్తం కార్యక్రమం లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కల్యాణ వేడుకల్లో భాగంగా వర్ధమాన నృత్యకళాకారిణి చేసిన నృత్య ప్రదర్శన కార్యక్రమానికి మరింత శోభను అందించింది. కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం భక్తులందరికీ తదీయారాధన ( అన్న ప్రసాదం ) నిర్వహించారు.

### వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం

లోకకళ్యాణార్థం జరిగే నవమి వేడుకల్లో భక్తులంతా పాల్గొని స్వామివారి కృపా కటాక్షాలు పొందాలని ఆకాంక్షించారు. శ్రీరాముని చల్లని దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు.

### విశాఖలో రెండు రోజుల పాటు మంత్రి మేరుగు నాగార్జున పర్యటన

ఉన్న పౌల్ట్రీ కాంప్లెక్స్ ను పరిశీలిస్తారు. ఆనందపురం నుంచి దేవరాపల్లికి చేరుకొని అక్కడి ఎస్సీ గురుకుల పాఠశాలను తనిఖీ చేస్తారు. దేవరాపల్లి నుంచి కొత్తవలసకు చేరుకొని అక్కడున్న ఎస్సీ కార్పొరేషన్ షాపింగ్ కాంప్లెక్స్ ను తనిఖీ చేస్తారు. దీని తర్వాత శ్రీక్రిష్ణపురంలో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ భూమిని పరిశీలిస్తారు.

### జీ20 సదస్సు పేరిట జీవీఎంసీ నిధుల దుర్వినియోగం: పీతల

సంస్థ ద్వారా 150 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసి జి 20 సదస్సుకు మేయర్ ను ఆహ్వానించకపోవడం మరో దారుణం. నగరపాలక సంస్థ నిధులు, నగరపాలక సంస్థ అధికారుల సేవలను వినియోగించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం గతంలో జరిగిన పెట్టుబడుల సదస్సు, ఇప్పుడు జరుగుతున్న జీ20 సదస్సులో మేయర్ కు ఆహ్వానం నిరాకరించి అవమానించడం గర్హనియం. మార్చిలో జరిగిన పెట్టుబడుల సదస్సు, ఇప్పుడు జరుగుతున్న జీ20 సదస్సు ల పేరిట విశాఖ నగరపాలక సంస్థ, విశాఖపట్నం అభివృద్ధి సంస్థ, ఏపీ అర్బన్ గ్రీన్ ద్వారా చేసిన ఖర్చులు, పూర్తయిన పనులపై వారం రోజుల్లో శ్వేత పత్రం విడుదల చేయాలి. మొత్తం వివరాలను ప్రజల ముందు ఉంచాలి, లేనిపక్షంలో ప్రజా పోరాటానికి న్యాయ పోరాటానికి సిద్ధమని తెలియజేస్తున్నాం.ఈ సమావేశంలో జనసేన నాయకులు పెసల శ్రీను, బి రవికుమార్, చిన్నబాబు, రూప, పీతల రాజు పాల్గొన్నారు.

# శిష్ట కరణం యువత సేవలు ప్రశంస నీయం

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శిష్టకరణం యువత ఫౌండేషన్ పేరుతో గత మూడు ఏళ్లుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆ సంస్థ సేవలు ప్రశంసనీయమని సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు కొనియాడారు. 10వ తరగతి పరీక్షలు రాయడానికి సిద్ధమవుతున్న విద్యార్థిని విద్యార్థులకు రైటింగ్ ప్లాన్కు రెండు పెన్నులు రెండు పెన్సిళ్లు ఒక ఎరేజర్ ఒక షార్ప్నర్ హాల్ టికెట్ అవన్నీ పెట్టుకోవడానికి ఒక పౌచ్ ఒక సెట్ తయారుచేసి విద్యార్థులకు శ్రీను బాబు చేతుల మీదుగా అందచేశారు. గురువారము సాయంత్రం డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీను బాబు మాట్లాడుతూ సమాజ సేవలో యువత భాగస్వామ్యులు కావా లన్నారు.. నిరుపేద విద్యార్థులు కి తల్లితండ్రులు తో పాటు సేవా సంస్థలు అండగా నిలవాలని కోరారు. ప్రముఖ కవి డాక్టర్ డబ్బిరు శ్రీకాంత్ విచ్చేసి విద్యార్థులకు పరీక్ష రాయడంలో మెలకువలను వివరిస్తూ టెన్షన్ లేకుండా ఏ విధంగా పరీక్షలు రాయాలో మాట్లాడారు. ఇందులో పాల్గొన్న విద్యార్థులు కోరాడ ప్రశాంతి మానాపురం మణిశంకర్ పట్నాయక్ ఎం మహేశ్వరి కే పావని ఎస్ హరి కీర్తి మొదలైన విద్యార్థులకు అందజేశారు. సంస్థ అధ్యక్షులు ఎం. సురేష్ కుమార్ మాట్లాడుతూ గత మూడేళ్లుగా శిష్టకరణం యువత అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి చేత మనల్ని పొందుతుందని భవిష్యత్తులో ఇంకా మరిన్ని కార్యక్రమాలు చేసి ప్రజల మనల్ని పొందాలని సమాజానికి సేవ చేయాలనుకునే వారికి మార్గదర్శకులుగా మానాపురం సురేష్ ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. శిష్టకరణం యువత కార్యదర్శి మరడం రవికాంత్ మాట్లాడుతూ పరీక్షల సమయం కావడం వలన పిల్లలు స్టడీ అవర్ లో ఉండి పోవడం వలన రాలేని వారికి ఏప్రిల్ 2వ తేదీ సాయంత్రం వరకు పంజాబ్ హోటల్ వద్ద ఉన్న శిష్టకరణం ఫౌండేషన్ ఆఫీస్ వద్ద విద్యార్థులు తల్లిదండ్రులు ఈ పరీక్ష సామాగ్రిని పొందడానికి అవకాశం కల్పిస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమములో ఏం. ఎస్.ఆర్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

# విజయవంతంగా జి-20 సదస్సు ముగింపు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగరంలో ప్రతిష్టాత్మకంగా జరిగిన జి-20 అంతర్జాతీయ సదస్సును అన్ని శాఖల సమన్వయంతో, నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఐ.పీ.ఎస్., పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు మధ్య ఎటువంటి లోటుపాట్లు లేకుండా విజయవంతముగా నిర్వహించడం జరిగింది.

నగరానికి విచ్చేసిన పలు దేశాల జి-20 ప్రతినిధులు, ప్రముఖుల కోసం పోలీసు సిబ్బందితో నిరంతర నిఘాతో, అన్ని భద్రతా చర్యలు చేపట్టారు.

జి-20 అంతర్జాతీయ సదస్సు జరిగిన వేదిక పరిసర ప్రాంతాలు, సదస్సుకు విచ్చేసిన విదేశీ ప్రతినిధులు బస చేసిన ప్రముఖ హోటళ్ళను, నగరంలో జి-20 ప్రతినిధులు సందర్శించిన కాపులుప్పాడ వద్ద ఎనర్జీ ప్లాంట్, ముడసర్లోవలోని ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్, మాదవధారలోని వాటర్ సస్టైనబుల్ ప్రాజెక్టుల వద్దా పూర్తి బందో బస్తు ఏర్పాట్లు చేసి ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా ముగిసేలా చర్యలు తీసుకోవడం జరిగింది.

జి-20 అంతర్జాతీయ సదస్సు ప్రాంగణం వద్దా , ఎయిర్పోర్ట్ వద్దా, సదస్సుకు హాజరగు ప్రతినిధులకు వసతి కల్పించే హోటళ్ల వద్దా స్నిఫర్ డాగ్ స్క్వాడ్లతో, బాంబు స్క్వాడ్లతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.

జి-20 ప్రతినిధులు ప్రయాణించు మార్గాలలో రూట్ బందో బస్తులతో పాటూ వి.ఐ.పిలు ప్రయాణించు రహదారులూ, సదస్సు వద్దా పూర్తి నిఘాతో ఏ.ఎస్.సి ,ఆర్.ఓ.పి లను నిర్వహిస్తున్నారు.

నగరంలో ముఖ్య ప్రాంతాలలో పికెట్స్,గార్డులను ఏర్పాటు చేసి నిరంతరం వాహనాలను తనిఖీ చేయడం జరిగినది.

నగర పోలీస్ కమిషనర్ గారు పలు శాఖల నగర అధికారులతో పాటూ, రాష్ట్రఅధికారులతో సమావేశాలలో పాల్గొంటూ, సదస్సు జరిగిన సమయంలోనూ,జి-20 ప్రతినిధులు పాల్గొన్న అన్ని కార్యక్రమాలను, వారి భద్రతా మరియు ఇతర ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ఈ అంతర్జాతీయ సదస్సు విజయవంతం కావడానికి కృషి చేశారు.

నగరంలో పరిస్థితులకు అనుగుణంగా , ఎంతో పగడ్బంధీగా భద్రతా ఏర్పాట్లు చేసి, అనునిత్యం పర్యవేక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతము చేస్తూ బందోబస్తు నిర్వహించిన పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి నగర పోలీస్ కమిషనర్ ప్రత్యేక అభినందనలు తెలియపరిచారు.

పోలీసులకు పూర్తిగా సహకరించి ఈ జి-20 అంతర్జాతీయ సదస్సును విజయవంతం చేయడం లో భాగమైన నగర ప్రజలకు నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఐ.పీ.ఎస్., కృతజ్ఞతలు తెలియజేసారు.

# 39 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర పోలీస్ కమిషనర్ సి.హెచ్ శ్రీకాంత్, ఐ.పీ.ఎస్., వారి ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది మార్చి 29 న ఇసుక, మద్యం, NDPS కేసులు, పేకాట వంటి గేమింగ్లు, టౌన్ న్యూసెన్స్ కేసులు(T.N Act), బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు.

పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గేమింగ్ యాక్ట్ నందు ఒక కేసు నమోదు చేసి,9 మందిని అరెస్టు చేసి 7790/- రూపాయల నగదును సీజ్ చేయడం జరిగినది.

నగరమంతా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో లా & ఆర్డర్ మరియు క్రైమ్ బీట్స్ మరియు మొబైల్స్ తో గస్తీ నిర్వహించి 281 వెహికల్స్ ను తనిఖీ నిర్వహించడం జరిగినది.

నగరంలో పలు ప్రాంతాలలో 39 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు.

పోలీసులు, సెబ్ అధికారులు గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అక్రమ మద్యం కలిగిన ఒకరిని అరెస్టు చేసి ఒక కేసు నమోదు చేసి 1.08 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 41మందిపై కేసులు నమోదు చేశారు.

నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 11 కేసులు నమోదు చేయబడ్డాయి.ఆటో వైలేషన్ కేసులు 107, ఆర్టీసీ వైలేషన్ కేసులు 01 నమోదు చేశారు. ఎం.వి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 1361 కేసులు నమోదు చేశారు.

నగరంలోని ప్రజలకు దిశా ?? యాప్ పట్ల అవగాహన కల్పించి, 84 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు.

G-20 అంతర్జాతీయ సదస్సు ప్రాంగణం వద్దా , ఎయిర్పోర్ట్ వద్దా, సదస్సుకు హాజరగు ప్రతినిధులకు వసతి కల్పించే హోటళ్ల వద్దా స్నిఫర్ డాగ్ స్క్వాడ్లతో, బాంబు స్క్వాడ్లతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తూ, G20 ప్రతినిధులు ప్రయాణించు మార్గాలలో రూట్ బందో బస్తులతో పాటూ వి.ఐ.పిలు ప్రయాణించు రహదారులూ, సదస్సు వద్దా పూర్తి నిఘాతో ఏ.ఎస్.సి ,ఆర్.ఓ.పి లను నిర్వహిస్తున్నారు

నగరానికి విచ్చేసిన పలు దేశాల G-20 ప్రతినిధులు, ప్రముఖుల కోసం పోలీసు సిబ్బందితో నిరంతర నిఘాతో, అన్ని భద్రతా చర్యలు చేపట్టడం జరిగినది.

### విశాఖ గెడ్డలో శవమై తేలిన విద్యార్థిని

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గొలుగొండ మండలంలో పండగ పూట విషాదం నెలకొంది. కేజీబీవీలో 9వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని.... అప్పిలి చిట్టమ్మ(14) ఇంటికి వచ్చి 28న పాఠశాలకు బయలుదేరి వెళ్ళింది. అయితే విద్యార్థిని తల్లిదండ్రులు తమ కూతురు పాఠశాలకు వచ్చిందా లేదని పాఠశాల హెచ్‌ఎంకి ఫోన్ చేసి అడగగా... హెచ్‌ఎం రాలేదని చెప్పారు. దీంతో తల్లిదండ్రులు విద్యార్థిని కోసం వెతకగా చోద్యం బోడ్డేరు గెడ్డలో అనుమానాస్పదంగా శవమై తేలింది. మృతదేహాన్ని గవర్నమెంట్ హాస్పిటల్ పోస్ట్ మార్టం కి తరలించారు.. కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### విశాఖలో ఆటో డ్రైవర్‌పై హత్యాయత్నం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆర్టీసీ కాంప్లెక్స్ లలిత జ్యువెలర్స్ ఎదురుగా చెప్పులు కుట్టేవాడు ఆటో పక్కకి పెట్టమని అడుగగా మాట వినలేదని కొబ్బరి బోండాలు కత్తితో బుర్రపై దాడి చేశాడు. వెంటనే సంఘటనా స్థలానికి స్పందించిన రెండో పట్నం పోలీసులు. ఆటో డ్రైవర్ శ్రీనివాస్ ని చికిత్స నిమిత్తం కేజీహెచ్ హాస్పిటల్ కు పోలీసులు తరలించారు. గాజువాక శ్రీనగర్ చెందిన ఆర్.శ్రీనివాస్ (38) ఆటో డ్రైవర్ పోలీసులు గుర్తించారు... నిందితుణ్ణిఅదుపులో తీసుకున్న రెండో పట్నం పోలీసులు.... కేసు నమోదు చేశారు.

### అన్నవరంలో వైభవంగా సత్యదేవుని గ్రామోత్సవం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని అన్నవరం గ్రామంలో శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓ చంద్రశేఖర ఆజాద్, ఆలయ ఉద్యోగులు, గ్రామంలోని భక్తులు కాషాయ జెండాలను చేతబూని రామనామ జపంతో గ్రామంలో ర్యాలీగా వెళ్లారు. స్వామివారు వచ్చే ప్రతీచోట గ్రామస్తులు ప్రత్యేకంగా శుభ్రంచేసిన వాకిలి ముందుకి స్వామివారిని ఆహ్వానించి హారతులు పట్టారు. పసుపు కుంకుమలు సమర్పించారు. ఈ గ్రామోత్సవం గ్రామంలోని ప్రధాన వీధులు గుండా సాగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. మహిళా భక్తులు కాషాయి రంగు దుస్తులతో ప్రత్యేకంగా తరలిరావడం స్వామివారి ఉత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్వామివారి పాదల మండపం వద్ద ఈ కార్యక్రమం స్వామివారికి సమర్పించిన హారతులతో ముగిసింది.

## పంచాంగం

శుక్రవారం 31-03-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం వసంత ఋతువు
చైత్ర మాసం

తిథి : శు. నవమి రా. 11.44
నక్షత్రం : పునర్వసు రా. 11.27
వర్జ్యం : ఉ. 10.18 ల 12.02




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


# నియామకం పారదర్శకంగా జరపాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఐటీడీఏ పరిధిలోని గురుకుల పాఠశాల, కళాశాలల్లో జరుగుతున్న ఉపాధ్యాయుల, అధ్యాపకుల నియామకాలు పారదర్శకంగా జరపాలని ఐటీడీఏ పీఓ విష్ణుచరణ్ ను గిరిజన సంక్షేమ సంఘం, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు పాలక రంజిత్ కుమార్, పాలవలస భగవాన్ లు కోరారు. ఈమేరకు వినతిపత్రాన్ని అందజేశారు. ఏకలవ్య నియామకాలకు డెమో చేసిన నవోదయ, సైనిక పాఠశాల ఉపాధ్యాయులచే డెమో నిర్వహించాలని కోరారు. డెమో పీఓ సమక్షంలో జరగాలని విజ్ఞప్తి చేశారు. అనేక ఆరోపణలు ఉన్న ఇద్దరు గురుకుల ప్రిన్సిపాల్ లను నియామకం ప్రక్రియలో లేకుండా చూడాలని కోరారు.పీఓ సానుకూలంగా స్పందించారు.

# అంతా రామమయం తెలుగు సామెతలు

చిన్నప్పుడు మనకు స్నానం చేయించగానే
అమ్మ నీళ్లను సంప్రోక్షించి చెప్పినమాట శ్రీరామరక్ష సర్వజగద్రక్ష...
బొజ్జలో ఇంత పాలుపోసి ఉయ్యాలలో
పడుకోబెట్టిన వెంటనే పాడిన పాట
రామలాలీ - మేఘశ్యామా లాలీ...
మంచో చెడో ఏదో ఒకటి జరగగానే
అనాల్సిన మాట - అయ్యో రామ...

వినకూడని మాట వింటే
అనాల్సిన మాట - రామ రామ...
తండ్రి మాట జవదాటనివాడిని పొగడాలంటే - రాముడు...
అన్నం దొరకకపోతే అనే మాట -
అన్నమో రామచంద్రా...
వయసుడిగిన వేళ అనాల్సిన మాట - కృష్ణా రామ...

తిరుగులేని మాటకు రామబాణం...
సకల సుఖశాంతులకు రామరాజ్యం...
అందరిపట్ల దయగలవాడు రాముడు ఎప్పుడూ మంచి బాలుడే.
ఆదర్శ దాంపత్యానికి సీతారాములు...
గొప్ప కుమారుడు రాముడు లాంటి కొడుకు...
అన్నదమ్ముల అనుబంధానికి రామలక్ష్మణులు...

ఎంత వివరంగా చెప్పినా అర్థం కాకపోతే ౦ రాత్రంతా రామాయణం విని పొద్దున్నే సీతకు రాముడేమవుతాడని
అడిగినట్లే ఉంటుంది...
చెప్పడానికి వీలుకాకపోతే
అబ్బో అదొక రామాయణం...
జవదాటడానికి వీల్లేని ఆదేశం అయితే లక్ష్మణ రేఖ...
ఎంతమంది ఎక్కినా ఇంకా చోటు మిగిలితే అదొక పుష్పకవిమానం...
కబళించే చేతులు,చేష్టలు
కబంధ హస్తాలు...

చూసిరమ్మంటే కాల్చి రావడం (హనుమ ).
అల్లరి మూకలకు నిలయం...
కిష్కింధ కాండ...
సాయం చేసినపుడు ఉడుత భక్తి...
కార్యాన్ని సాధించినపుడు హనుమ యుక్తి...
యుద్ధమంటే రామరావణ యుద్ధమే .
ఎప్పటికీ రగులుతూ ఉండేవన్నీ
(రావణ కాష్టాలే .)
మెలకువ లేని నిద్ర కుంభకర్ణ నిద్ర...
కొడితే బుర్ర రామకీర్తన పాడుతుంది.

# పేద పిల్లలకు ఉచితంగా విద్య అందిస్తున్న ఎస్‌బిసి-కెటిసి

తల్లి తండ్రులు లేని పిల్లలు ఎవరయినా ఉంటే వారికి ప్రముఖ సంస్థ అయిన కాకినాడ SBC-KTC వారు 1వ తరగతి నుండి వారు ఎంత చదివితే అంత చదివించి వారికి ఉన్నత భవిష్యత్తు ఇచ్చే వరకు వారి పూర్తి బాధ్యతలు తీసుకుంటుంది వారికి అన్ని ఉచితం

LKG నుండి PG వరకు ఇంగ్లీష్ మీడియం

1.నో హాస్టల్ ఫీజు 2.నో స్కూల్ ఫీజు 3 నో కాలేజ్ ఫీజు. 4.నో బిల్డింగ్ ఫీజ్.

**ముఖ్య గమనిక:** తల్లిదండ్రుల్లో ఎవరైనా ఒకరు లేకపోయినా, లేదా పేదపిల్లలు ఎవరైనా ఉంటే ఇదే SBC-KTC సంస్థ వారికి కూడా మంచి భవిష్యత్తు ఇస్తుంది వారికి స్కూల్ ఫీజు కేవలం నెలకు 300 రూ.మాత్రమే. హాస్టల్ ఫీజు ఉచితం. మెస్ ఫీజు ఉచితం LKG నుండి PG వరకు ఇంగ్లీష్ మీడియం వివరాలకు సెల్: 9652165752.

విశాఖ సమాచారమ్

శుక్రవారం 31-03-2023

## వరాహస్వామిని మొదట ఎందుకు దర్శించుకోవాలి..

వేంకటేశ్వర స్వామి కంటే ముందుగా వరాహస్వామిని ఎందుకు దర్శించుకోవాలి.

కలియుగ వైకుంఠమైన తిరుమలకు వేంకటాచలం అనే పేరు కూడా ఉన్నదని చాలా మందికి తెలుసు కానీ తిరుమలను ఆది వరాహ క్షేత్రం అంటారని తెలిసిన వారు తక్కువే.

అంతే కాదు శ్రీవారి దర్శనం కంటే ముందుగానే స్వామి వారి పుష్కరిణి పక్కనే ఉన్న శ్రీ లక్ష్మీ వరాహ స్వామి వారి దర్శనం చేసుకుంటుంటారు , కానీ ఎందుకలా చేసుకోవాలి అనే వివరాలు తెలుసుకోవడం మన కనీస ధర్మం. పద్మావతి అమ్మవారిని పరిణయం ఆడడానికి మునుపే శ్రీనివాసుడు తిరుమల చేరుకుని వకుళా మాత ఆశ్రమంలో ఉండేవారు. అప్పటికే అక్కడ తపస్సు చేసుకునే వరాహ స్వామి వారిని కలిశారు శ్రీవారు. అమ్మవారిని కల్యాణం చేసుకున్నాక తిరుమల లోనే స్థిర నివాసం ఏర్పరచుకోదలచి వరాహ స్వామి వారి దగ్గర కాస్త స్థలం అరువుగా తీసుకున్నారు.

తిరుమలలో శ్రీనివాసుడు వెలసి 5000 సంవత్సరాలవ్వగా, అప్పటివరకూ తిరుమల శిఖరం వరాహస్వామి సొంతంమై ఉండేది.

అప్పటిలో వరాహ స్వామి వద్ద శిఖరంపై వంద చదరపు అడుగుల స్థలాన్ని బహుమతిగా తీసుకున్నాడు వెంకటేశ్వరస్వామి. దానికి బదులుగా శ్రీనివాసుడు ఒక హామీ ఇచ్చాడు వరాహస్వామికి.

అదేమిటంటే తనకోసం వచ్చే భక్తులు ముందుగా వరాహస్వామిని దర్శించుకు వచ్చేలా చూస్తానని చెప్పాడు. తిరుమలలో వెలసిన తొలి దైవం వరాహ స్వామి, అందువల్లనే వేంకటాచలం వరాహ క్షేత్రంగా ప్రసిద్ధి కెక్కింది.

తిరుమల శ్రీవారి ఆలయ పుష్కరిణికి వాయువ్య మూలలో తూర్పు ముఖంగా శ్రీ వరాహ స్వామి ఆలయం వుంది. వెంకటేశ్వరస్వామికి ఇక్కడ స్థలం ఇచ్చినందుకు వరాహ స్వామికి తొలిదర్శనం, మొదటి అర్చన, మొదటి నివేదన జరిగేట్లు తామ్రపత్రం (రాగిరేకు) పైన వేంకటేశ్వరుడు రాసి ఇచ్చాడు. ఈ తామ్రపత్రం మీద బ్రాహ్మీ లిపిని పోలిన అక్షరాలు దానిమీద ఉన్నాయి.

## పౌష్టికాహార లోప నివారణపై అవగాహన కలిగి ఉండండి



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** పౌష్టికాహార లోప నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అంగన్వాడి సూపర్వైజర్ విజయ్ కుమారి అన్నారు. పౌష్టికాహార పక్షోత్సవాలలో భాగంగా అంగన్వాడీలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అంతర్జాతీయ చిరుధాన్యాల ఏడాదిలో భాగంగా ఐసిడిఎస్ కిటుముల సెక్టార్ సూపర్వైజర్ విజయ్ కుమారి సెక్టారు పరిధిలోని అంగన్వాడీలు చిరుధాన్యాల (మిల్లెట్స్) తో తయారుచేసిన పౌష్టికాహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహార పక్షోత్సవాలు నిర్వహిస్తూ గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించుకోవడం శుభసచకమన్నారు. మన్యంలో ఐసిడిఎస్ ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నప్పటికీ చాలామంది ఆ పౌష్టిక ఆహారాన్ని సరైన రీతిలో సద్వినియోగం చేసుకోకపోవడం వలన మన్యంలో పౌష్టికాహార బాధితులు అధికంగా ఉంటున్నారన్నారు. ఈ దశలో పిల్లలు, గర్భిణీలు, బాలింతలు తినే ఆహారంలో చిరుధాన్యాలను కూడా కలిపి ఆహార పదార్థాలు తయారు చేసుకుని భుజించే పద్ధతిని అలవాటు చేసేందుకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనివలన ముందుగా గర్భిణీలు, బాలింతలు పౌష్టిక లేమి లేకుండా ఉండే అవకాశం ఉందన్నారు. తద్వారా పుట్టే బిడ్డ మొదలు పిల్లలు ఆరోగ్యవంతులుగా పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయంలో తల్లుల పాత్ర కీలకమని ఆమె గుర్తు చేశారు. అనంతరం గర్భిణీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త భవాని, ఆయాలు, అధిక సంఖ్యలో తల్లులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కారువాలో కన్నుల పండువగా శ్రీ సీతారాములకల్యాణ వైభోగ వేడుక



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):** శ్రీరామనవమి సందర్భంగా దేవరపల్లి మం, తారువ గ్రామంలోని రామాలయంలో కన్నుల పండుగగా, ఆకర్షణగా శ్రీ సీతారాముల కల్యాణ వైభోగ వేడుక నిర్వహించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు స్వగ్రామం కావడంతో కల్యాణ వేడుక ఏర్పాట్లను గ్రామ పెద్దలు, యువతతో కలిసి ఉదయం నుండి అయన స్వయంగా దగ్గరుండి సేవ చేసారు. వివాహ కార్యక్రమం అనంతరం అన్న సంతర్పణలో పాల్గొని భక్తులకు అసౌకర్యం కలుగకుండా వేడుక జరిపించారు. ఈ వేడుకలో కుటుంబ సభ్యులు గ్రామస్థులు అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి మహిళా అధ్యక్షురాలు అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాములు కళ్యాణ మహోత్సవాలలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధ




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు గురువారం అనకాపల్లి పట్టణంలో వివిధ దేవాలయాల్లో జరుగుతున్న సీతారాముల కళ్యాణం తిలకించారు. ఈ సందర్భంగా దేవాలయాల శ్రీ సీతారాముల ను దర్శించుకుని పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కోట్ని వీధి రామాలయంలో కోట్ని కొండలరావు ఆధ్వర్యంలో కోట్ని రాంబాబు తలారి ప్రసాదు కోట్ని రామకృష్ణ మామిడి రాధాకృష్ణ షేక్ రియాజ్ అండిబోయిన శేషు మల్ల గణేష్ గొల్ల వీధి రామాలయంలో బోడి వెంకటరావు ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమంలో అయిత సన్యాసిరావు సారిపల్లి శ్రీనివాసరావు కుప్పిలి జగన్ విల్లూరి రమణబాబు బొడ్డేడ మురళి పూడిమడక రోడ్డు రామాలయంలో మావల్ల జగన్ ఆధ్వర్యంలో జరుగుచున్న కార్యక్రమంలో బొడ్డేడ దేవయ్య యల్లప్ప సంతోష్ చేపల బజార్ రాములవారి కోవెలలో కొణిదల నారాయణరావు కొణిదల నూకరాజు సిరసపల్లి సూరిబాబు సిరసపల్లి ఆదిబాబు కొణతాల రత్నకుమారి కామదేను ప్రసాద్, రింగ్ రోడ్ రామాలయంలో అన్నదాన కార్యక్రమంలో రేబాక ఈశ్వరి అప్పారావు దిబ్బ వీధి రామాలయంలో దాడి భాస్కరరావు సిలపరశెట్టి శ్రీనివాసరావు కొణతాల సీతారాం, యల్లపు గోవిందా, కొణతాల బాల ,ఆళ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వారపు సంతలో ఈదురుగాలుల బీభత్సం
### దుకాణాలపై కూలిన వృక్షం



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** చింతపల్లి వారపు సంతలో ఈదురు గాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. దీంతో స్థానిక డైరీ ఫారం సమీపంలో వృక్షం దుకాణాలపై పడడంతో వ్యాపారులు బీతిల్లారు. చెట్టు కూలినప్పటికీ ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వేసవికలంలో కురుస్తున్న అకాల వర్షాలకు తోడు ఈదురు గాలుల బీభత్సంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు.

## దేవాదాయశాఖ ఆలయ భూములను పరిరక్షించడంలో విఫలం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వైసీపీ ప్రభుత్వం జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాత ఒక పద్ధతి ప్రకారం హిందూ దేవాలయాలపై దౌర్జన్యాలు విగ్రహాల ధ్వంసం దేవుని రధాలు కాల్చి వేయడం తిరుమల తిరుపతి దేవస్థానం నిధులను కాజేయడం దేవాలయ భూములను దోచుకోవడానికి తెర లేపారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు వైసీపీ ప్రభుత్వం పై ఘాటుగా విమర్శలు చేశారు. దేవాలయ భూములను రక్షించడంలో అధికారులు పాపానికి ఒడిగొట్టుకుంటున్నారని గతంలో హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి మొట్టికాయలు వేసిన వీరిలో మార్పు రాలేదని మంత్రులు ప్రజాప్రతినిధులు రాజకీయ ప్రయోజనాలు కాపాడేందుకే అధికారులు పనిచేస్తున్నారని దేవాదాయ ధర్మాదాయ శాఖ భూములను పరిరక్షించడంలో పూర్తిగా విఫలం చెందారని వెంకటరావు ఆవేదన వ్యక్తపరిచారు. ఉత్తరాంధ్రలో వైసిపి చోటా మోటా నాయకులు దేవాదాయ శాఖ భూములను ఆక్రమించుకోవడం లేఔట్ లు వేసే వరకు కూడా సదరు డిపార్ట్మెంట్లో అధికారుల స్పందన లేకపోవడం అధికారులు కూడా వైసిపి నాయకులను చూసి భయపడే పరిస్థితిని రాష్ట్రంలో కల్పించారని దీన్నే ఆసరాగా తీసుకొని పేదల భూములను కూడా దోచుకోవడానికి హరిజన గిరిజనలకు ఇచ్చిన సాగు భూములలో కూడా చొచ్చుకొని ఆక్రమించుకోవడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని పత్రికల్లో కథనాలు వచ్చిన తర్వాత దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు మొక్కుబడిగా ఆయా ప్రాంతాలకు వెళ్లి పర్యవేక్షణ చేసి వస్తున్నారని దేవాలయ భూములను కాపాడడంలో పూర్తిగా విఫలం చెందారని వెంకటరావు వ్యాఖ్యానించారు. నిన్న కడప జిల్లాలో దేవాదాయ భూములకు అభ్యంతరాలు లేని జీవోను దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ భయం లేకుండా రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితా నుండి 22 ఏ నుండి తొలగిస్తూ ఉత్తూరువులు జారీ చేయడానికి హైకోర్టు తప్పు పట్టిందని కమిషనర్ గా కొనసాగడానికి అర్హత లేదని ప్రైవేటు వ్యక్తులతో కుమ్మక్కై దేవుడు భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాధత్వం చేస్తున్నారని ఇటువంటి అధికారులను కొనసాగించడం అంటే దొంగ చేతికి తాళాలు ఇచ్చినట్లేనని అన్నారు. ప్రైవేటు వ్యక్తుల భూముల్లో సర్వే రాళ్లపై జగన్ రెడ్డి ఫోటో పాసు పుస్తకాల జగన్ రెడ్డి ఫోటో వేసుకోవడం చూస్తే రాష్ట్రవ్యాప్తంగా భూములు కలిగే ఉన్నవారు ఆందోళన చెందుతున్నారని వెంకటరావు అన్నారు.

## ఏప్రిల్ 1 మానవహారం జయప్రదం చేయండి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ స్టీల్ప్లాంట్ను స్ట్రాటజిక్ సేల్ పేరుతో 100శాతం అమ్మాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రజాద్రోహ నిర్ణయాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విశాఖపట్నంతో పాటు తెలుగురాష్ట్రాల్లో ఆందోళన జరుగుతోంది. విశాఖ జిల్లాలోని అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాలు జెఎసిగా ఏర్పడి ప్రజలను భాగస్వాములను చేసి పలురూపాల్లో ఆందోళనలు చేపడుతున్నాయి. జివియంసి గాంధీ విగ్రహం వద్ద రిలే దీక్షా శిబిరం నిర్వహిస్తున్నాము. ఏప్రిల్ 1కి ఈ శిబిరం రెండు సం?రాలు పూర్తి చేసుకుంటోంది. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఈ దేశం, ప్రజల ప్రయోజనాల కన్నా తన అనుకూల కార్పొరేట్ల ప్రయోజనాలకే ప్రాధాన్యత నిస్తోంది. విశాఖ స్టీల్ప్లాంట్ పూర్తి స్థాయిలో ఉత్పత్తి జరగకుండా దెబ్బతీస్తోంది. ముడి ఇనుము, బొగ్గు సరఫరా కానివ్వడం లేదు. రైల్వే రేక్స్పై ఆంక్షలు. సంస్థకు వర్కింగ్ కేపిటల్ ఇవ్వడంలేదు. ప్లాంటును ఖాయిలా పరిశ్రమగా మార్చే ద్రోహంలో కేంద్ర మోడీ ప్రభుత్వమున్నది. ప్రభుత్వ బ్యాంకులలోని ప్రజల సొమ్ము 6.31 లక్షల కోట్లు రూపాయాలను మాఫీ చేసి కార్పొరేట్లకు సేవ చేస్తోంది. సంస్థ ఉత్పత్తి సామర్థ్యం పెంచేందుకు స్టీల్ప్లాంటు చేసిన 20,000 కోట్ల రూ?లు మాఫీ చేయడానికి చేతులు రావడం లేదు. ప్లాంటు నుండి 50వేల కోట్ల రూ?లు ఆదాయం పొందిన కేంద్ర ప్రభుత్వం వర్కింగ్ కేపిటల్ ఇవ్వడం లేదు. సంస్థను ఆర్థికంగా దెబ్బతీసి పరిశ్రమను, కోట్ల విలువైన వేలాది ఎకరాల భూములను కార్పొరేట్లకు కట్టబెట్టే పన్నాగంలో కేంద్ర ప్రభుత్వమున్నది.

దీనిని ఎదుర్కొనేందుకు ఆందోళన ఉదృతం చేయాలని జెఎసి నిర్ణయించింది. దీనిలో భాగంగా తేది 01-04-2023 ఉ 10గం?లకు జివియంసి గాంధీ విగ్రహం నుండి గురజాడ విగ్రహం వరకు ప్రదర్శన అనంతరం మానవహారం నిర్మించాలని జిల్లా కార్మిక, ప్రజల సంఘాల జెఎసి నిర్ణయించింది. కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

## శ్రీ సీతారాములకు పట్టు వస్త్రాలను సమర్పించిన మాజీ ఎమ్మెల్యే పీలా




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గురువారం శ్రీ రామ నవమి పర్వదినం సందర్భంగా అనకాపల్లి పట్టణంలోని, 82వ వార్డు పుడిమడక రోడ్డులోని రామాలయం వేల్పుల వీధి, కోట్ని వీధి, చేపల బజార్, నెయ్యిల వీధి, మళ్ళ వీధి, బోయ గూడెం, చిన రామస్వామి గుడి, దిబ్బ వీధి, రామాలయలలో జరిగిన శ్రీ సీతా రాములు కళ్యాణంలో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా మళ్ళ సురేంద్ర, మాదంశెట్టి నీల బాబు,పోలారపు త్రినాథ్, బొడ్డపు ప్రసాద్, సంకర్ల పద్మ లతా,ఆళ్ల రామచంద్ర రావు, తలారి లక్ష్మీ ప్రసాద్ ,కొణతాల రత్న కుమారి, గొర్లి శేఖర్, బుద్ధ శ్రీను, కర్రి మల్లేశ్వరరావు, భరణి, రవి, వేదుల్ల బాలాజి, బొడ్డేడ దేవయ్య, దాడి జగన్, పిట్ల రాజు,అకుల నానాజీ, ఆళ్ల జగన్, మళ్ళ రామ్ బుజ్జి, గోవిందా,సురి సతీశ్,కోటిని రాంబాబు, కోట్ని ఉమా, సురి సతీశ్,కోటిని రాంబాబు, పేతకం శెట్టి వెంకటరావు, కోట్ని ఉమా, బాబు,పాలిమేర ఆనంద్, బొడ్డేడ మురళీ,కర్రి కళ్యాణ్, రెబాక ఈశ్వర అప్పారావు,తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద రామస్వామి ఆలయంలో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని పెద్ద రామస్వామి ఆలయంలో శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పార్లమెంటరీ పరిశీలకుడు దాడి రత్నాకర్ అచ్యుత దంపతులు శ్రీరాములు వారి కల్యాణాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, వైసీపీ నేత కొణతాల మురళీకృష్ణ, కర్రీ దివాకర్ రావు, కర్రి శివుడు, దాడి జగన్ ప్రభాకర్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా నిర్వాహకులు పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఏపీలో పురుష ఓట్లకు డిమాండ్.



ఇది ఒక నరాలు తెగే ఉత్కంఠ. వచ్చే 2024 ఎన్నికలు అత్యంత కీలకంగానే కాకుండా.. ప్రతిష్టాత్మకంగా కూడా మారిపోయాయని తెలుస్తోంది. వచ్చేఎన్నికల్లో విజయం దక్కించుకుంటే.. మనకు 30 ఏళ్ల పాటు తిరుగులేదని వైసీపీ అధినేత సీఎం జగన్ చెబుతున్న విషయం తెలిసిందే. ఇక టీడీపీ కూడా ఇదే భావిస్తోంది. ఈసారి గెలుపు గుర్రం ఎక్కకపోతే.. కష్టమని ఇప్పటికే తీర్మానం చేసుకుంది. ఈ క్రమంలో దూకుడు పెంచింది.

యువగళం పాదయాత్ర ద్వారా..నారాలోకేష్ను భావి పార్టీ అధ్యక్షుడిగా తీర్చిదిద్దే ప్రయత్నం ప్రారంభిం చింది. ఇక తనకు పథకాలే రక్షగా నిలుస్తాయని... వైసీపీ భావిస్తోంది.


ఈనేపథ్యంలో ఇరు పార్టీలు కూడా వచ్చే ఎన్నికలను ప్రాణంగా భావిస్తుంది. ఈ క్రమంలో అసలు ప్రజానాడి ఎలా ఉందనేది చూస్తే.. ఇప్పటి వరకు ఉన్న అంచనాల మేరకు.. ఫిఫ్టీ-ఫిఫ్టీగా ఉందని అంటున్నారు పరిశీలకులు.

సీఎం జగన్ను ఇష్టపడుతున్న వారు అదేసమయంలో చంద్రబాబు విజన్కు జై కొడుతున్న వారు కూడా సమానంగానే ఉన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని మధ్యతరగతి దిగువ మధ్యతరగతి మహిళలు అందరూ కూడా.. జగన్కు జై కొడుతున్నారు. ప్రభుత్వం ఇస్తున్న పథకాలు తీసుకుంటున్నవారు.. జగన్వైపు ఉన్నారనేదివాస్తవం. అయితే.. మధ్యతరగతి సహా.. పురుషుల ఓట్లు ఈ సారి టీడీపీకి అనుకూలంగా ఉన్నాయని తెలుస్తోంది.

ఇప్పటి వరకు ఏ ఎన్నిక వచ్చినా.. మహిళా ఓటు బ్యాంకు ప్రధానంగా డిసైడ్ ఫ్యాక్టర్గా ఉంది. దీంతో మహిళలకు సానుకూల మైన పథకాలను ప్రవేశ పెట్టి..తద్వారా.. కుటుంబాల ఓట్లను తమకు అనుకూలంగా వేయించుకునే ప్రయత్నాలు సాగాయి.

అయితే.. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది.. పురుషుల ఓట్లు ప్రధానంగా మారాయి. వైసీపీ ప్రభుత్వంలో మద్యం ధరలు పెరగడం ఇతర పన్నుల పేరుతో బాదుడు వంటివి పురుషులపై ప్రభావం చూపిస్తున్నాయి. దీంతో వచ్చే ఎన్నికల్లో పురుష ఓట్లు డిసైడ్ ఫ్యాక్టర్ అవుతున్నాయని అంటున్నారు. దీంతో టీడీపీ ఆదిశగా అడుగులు వేయాలని నిర్ణయించినట్టు సమాచారం.

# రూ.20 కే మినీ హెూటల్ లో గది.. రూ.30కే భోజనం



ఈరోజుల్లో హెూటల్ గది ఎంత ఉంటుంది. ఒక రోజుకు రూ.1000 నుంచి లగ్జరీని బట్టి లక్షల వరకూ ఉంటుంది. అయితే ఏదైనా పని మీద ఊరు వెళ్లిన కుటుంబాలకు ఈ భారం చాలా కష్టం.. పేదలు కూలీలు రోడ్లు బస్టాండ్ల వద్ద పడుకోవడమే.

అయితే కూలీల కష్టాలు తెలిసిన ఓ రిక్షా వాలా తాజాగా వారి కోసం తన ఇంటినే మినీ హెూటల్ లా మార్చాడు. రేకులతో గూడు కట్టేసి అందులో చీప్ గా వారిని బస చేసే ఏర్పాట్లు చేశాడు. వారి కష్టాలను తీర్చి శభాష్ అనిపించుకుంటున్నాడు.

పశ్చిమ బెంగాల్ లోని ఓ మినీ హెూటల్ లో కేవలం రూ.20 చెల్లించి గదిని అద్దెకు తీసుకోవచ్చు. దీంతోపాటు అక్కడ అతి తక్కువ ధరకే భోజనం కూడా లభిస్తుంది. అయితే ఈ హెూటల్ కేవలం రేకులతో నిర్మించింది. సౌకర్యాలు తక్కువ. ఓ రిక్షావాలా కూలీల కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక హెూటల్ ఇదీ.

పశ్చిమ బెంగాల్ లోని శిలిగుడి ప్రాంతంలో పనిచేయడం కోసం రోజువారీ కూలీలు దూర ప్రాంతాల నుంచి వస్తుంటారు. ఇలా వచ్చిన వారు కొన్ని సార్లు రెండు మూడు రోజులు అక్కడే ఉండాల్సి వచ్చేది.

అలాంటి సమయాల్లో వారు తమకొచ్చే రోజువారీ కూలీతో సాధారణ హెూటల్ లో గదిని అద్దెకు తీసుకునే అవకాశం ఉండదు. వీరిని దృష్టిలో ఉంచుకొని మహేంద్ర సర్కార్ అనే రిక్షావాలా ఇనుప రేకుల సహాయంతో తన ఇంటినే రెండంతస్తుల భవనంగా మార్చాడు.

ఇందులోని గదుల్లో ఓ బెడ్ లైట్ ఫ్యాన్ మొబైల్ ఛార్జింగ్ పాయింట్ వంటి సౌకర్యాలను కల్పించాడు. 24 గంటల పాటు బస చేయడానికి కేవలం రూ.20 వసూలు చేస్తున్నాడు. దీంతోపాటుగా శాకాహార భోజనం రూ.30 చేపలు రూ.50 చికెన్ మీల్స్ రూ.60కే అందిస్తున్నాడు.

# ఏపీ బీజేపీలో ఏం జరుగుతోంది



ఔను. ఏపీ బీజేపీలో ఏం జరుగుతోంది? ఏయే నాయకులు ఏం చేస్తున్నారు? అనే విషయాలపై తాజాగా కేంద్రంలోని బీజేపీ పెద్దలు ఆరా తీసినట్టు తెలిసింది. కొన్ని రోజుల కిందట జరిగిన ఎమ్మెల్యే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఉత్తరాంధ్రలో సిట్టింగ్ బీజేపీ అభ్యర్థి మాధవ్ పరాజయం పాలవడం.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా బీజేపీ ఉద్యమించడం వంటి పరిణామాల నేపథ్యంలో ఏపీ బీజేపీ నేతలు ఆశించిన విధంగా స్పందించకపోవడంపై ఆరా తీస్తున్నారు.

కొందరు ఇప్పటికే రాష్ట్ర బీజేపీ చీఫ్ సోము వీర్రాజుకు వ్యతిరేకంగా.. నివేదికలు సమర్పించారు. ఆయనను మార్చి తీరాల్సిందేనని.. సీమకు చెందిన ఇద్దరు ఎంపీలు ఏకంగా.. సంతకాలు చేసి మరీ బీజేపీ అధిష్టా నానికి నివేదికలు పంపించారు.

వీటిని పరిగణనలోకి తీసుకున్న బీజేపీ కేంద్ర పెద్దలు.. ఏపీలో కేవలం సోము కేంద్రంగా నాయకుల మధ్య వివాదాలు ఏర్పడుతున్నాయా? అనే కోణంలోనూ పరిశీలన చేస్తున్నారు.

వీటికితోడు.. ఇటీవల కన్నా లక్ష్మీనారాయణ కూడా పార్టీ మారిపోయారు. ఇవన్నీ కూడా కేవలం 20 రోజుల వ్యవధిలోనే చోటు చేసుకోవడం.. ముఖ్య నేతలుగా కేంద్ర పార్టీ గుర్తించిన పురందేశ్వరి. నుంచి సీఎం రమేష్.. సుజనా చౌదరి వరకు ఎవరూ స్పందించకపోవడం.. సోముకు మద్దతుగా లేకపోవడం వంటి వాటిని సీరియస్గా తీసుకుంటున్నారు.ఈ నేపథ్యంలో వచ్చే నెలలో జేపీ నడ్డా ఏపీలో పర్యటించనున్నారని.. నాయకులకు వర్తమానం అందింది.

ఈ క్రమంలో ఏపీలో భారీ మార్పులు ఉండే అవకాశం ఉందని.. అసలు చేరికలు లేకపోగా.. ఉన్న నాయకులు కూడా ఓడిపోవడం.. పార్టీలు మారిపోవడం.. ఏ విషయంపైనా ప్రజల్లోకి వెళ్లకపోవడం వంటి అంశాలను.. పార్టీ అధిష్టానం సీరియస్ గా తీసుకున్నట్టు సమాచారం.

అయితే సోముకు మార్పు ఉండదని.. ఆయ న చెప్పినట్టు వినాలని.. పార్టీ అధిష్టానం అన్నీ గమనిస్తోందని.. ఇప్పటికే సంకేతాలు పంపిన నేపథ్యంలో నడ్డా పర్యటన మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

# అమెరికా స్కూల్లో కాల్పులు.. ఆరుగురు మృతి



అమెరికాలోని టెన్నెసీ రాష్ట్రం నాష్విల్లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో.. ఆడ్రి హేల్(28) అనే మహిళ విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడడం.. ఈ ఘటనలో ముగ్గురు పిల్లలు సహా ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం తెలిసిందే. ఇక ఈ దారుణ ఘటనలో మరికొందరు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. సాయుధురాలైన మహిళపై ఎదురుకా ల్పులు జరిపారు.

ఈ కాల్పుల్లో నిందితురాలు ఆడ్రిహేల్ కూడా అక్కడికక్కడే చనిపోయింది. ఇక ఆడ్రి జరిపిన కాల్పుల్లో మృతులను ఎల్విన్ డిక్హస్(9) హాలీ స్క్రగ్స్(9) విలియం కిన్నీ(9) కేథరిన్ కూన్స్(60) సింథియా పీక్(61) మైక్ హిల్(61)గా గుర్తించారు. ఈ మారణహెూమం మొత్తం 14 నిమిషాల పాటు సాగింది.

అమెరికా కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 10.13గంటలకు కాల్పుల ఘటన మొదలుకాగా.. 10.27గంటలకల్లా కాల్పులకు తెగబడిన సాయుధురాలిని పోలీసు బృందం కాల్చిచంపింది. నిందితురాలి వద్ద నుంచి రెండు రైఫిల్స్ ఓ హ్యాండ్గన్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు చెప్పారు.

ఆడ్రి హేల్ చివరి సందేశం ఇదే..

అయితే.. ఇంత మారణహెూమానికి కారణమైన ఆడ్రిహేల్.. ఈ దారుణానికి పాల్పడక ముందు.. తన మాజీ మిడిల్ స్కూల్ బాస్కెట్బాల్ సహచరుడు అవెరియాన్నా పాటన్కి కొన్ని సందేశాలు పంపించింది. వీటిలో సూసైడ్ నోట్ కూడా ఉండడం గమనార్హం. ఆమె ఇదే స్కూల్లో చదువుకోవడం గమనార్హం. ఇక ఈ దారుణానికి ఆమె మానసిక స్థితి సహకరించలేదనే వాదన పోలీసుల నుంచి వినిపించింది. అంతేకాదు.. ఆమె ప్రేమలో విఫలమైనట్టు కూడా తెలుస్తోంది. ఇక చివరిగా పంపిన సందేశాలు చూస్తే..

న్యూస్ ఛానల్ 5 విడుదల చేసిన చిత్రాల ప్రకారం ఆడ్రీ హేల్ తన మాజీ బాస్కెట్బాల్ సహచరుడు అవెరియన్నా పాటన్ దాడి జరిగిన రోజు ఉదయం 9.57 గంటలకు ఇన్స్టాగ్రామ్లో కొన్ని సందేశాలు వచ్చాయి. "నేను ఈ రోజు చనిపోవాలని ప్లాన్ చేస్తున్నాను. ఇది జోక్ కాదు!! నేను చనిపోయిన తర్వాత వార్తల్లో మీరు బహుశా నా గురించి వినే ఉంటారు. ఇది నా చివరి వీడ్కోలు. నేను నిన్ను ప్రేమిస్తున్నాను. మరో జీవితంలో మళ్లీ కలుద్దాం" అని ఆడ్రీ హేల్ తన చివరి సందేశంలో పేర్కొంది.

"నాకు బతకాలని లేదు. నన్ను క్షమించండి. నేను మిమ్మల్ని బాధపెట్టడానికి లేదా దృష్టిని ఆకర్షించడానికి ప్రయత్నించడం లేదు. నేను చనిపోవాలి.. నేను ఏమి చేయబోతున్నానో నా కుటుంబానికి తెలియదు" అని చివరి సందేశాల్లో పేర్కొనడం గమనార్హం.

# ఏంటీ టోల్ ట్యాక్స్.. ఎందుకు చెల్లించాలి



రాష్ట్రంలోని రోడ్లను ఉపయోగించడానికి ప్రతి వాహనదారుడు ఆ రాష్ట్ర ప్రభుత్వానికి రోడ్ ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. వాహనం బరువు, తయారైన సంవత్సరం, సీటింగ్ కెపాసిటీ, ఇంజిన్ రకాలను బట్టి ఈ ట్యాక్స్ మొత్తాన్ని నిర్ణయిస్తారు. ఈ ట్యాక్స్ చెల్లించాం కదా అని విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనంతో రౌండ్స్ కొట్టొచ్చని అనుకోవద్దు. ఎందుకంటే మళ్లీ ఆ రోడ్డుపై ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. దీన్ని రోడ్ ట్యాక్స్ అనరు. టోల్ ట్యాక్స్ అంటారు. రవాణా సౌకర్యాలను మెరుగు పరిచేందుకు కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్హెచ్ఏఐ) పని చేస్తుంది. ఇది ప్రైవేటు కాంట్రాక్టు సంస్థల సహాయంతో వివిధ రాష్ట్రాల మధ్య హైవేలు, ఎక్స్ప్రెస్ హైవేలు నిర్మిస్తుంది. రోడ్డు వేయడానికి చేసిన ఖర్చును టోల్ రూపంలో వసూలు చేసి కాంట్రాక్టర్లకు చెల్లిస్తుంది. ఈ ప్రక్రియ కొన్నేళ్లపాటు సాగుతుంది. రోడ్డు వేయడానికి ఖర్చు చేసిన మొత్తం వసూలైన తరువాత టోల్ ఫీజును 40 శాతానికి తగ్గించాలనే నిబంధన ఉంది.

**ప్రతి 60 కిలోమీటర్ల పరిధిలో టోల్**

టోల్ ట్యాక్స్, టోల్ ఛార్జీలను టోల్ అని సింపుల్గా పిలుస్తుంటారు. ఎక్స్ప్రెస్ వేస్, సొరంగ మార్గాలు, వంతెనలు, జాతీయ, రాష్ట్ర రహదారులపై రాకపోకలు సాగించే వాహనాల నుంచి టోల్ వసూలు చేస్తారు. ద్విచక్ర వాహనాలకు టోల్ నుంచి మినహాయింపు ఉంటుంది. మిగిలిన వాహనాల పరిమాణాన్ని బట్టి టోల్ వసూలు చేస్తారు. టోల్ చెల్లించే రహదారులను టోల్ రోడ్లని అంటారు. వీటి నిర్వహణ బాధ్యతను ఎన్హెచ్ఏఐ పర్యవేక్షిస్తుంటుంది. నిర్దేశిత ప్రదేశంలో టోల్ బూత్లు, ప్లాజాల పేరిట కౌంటర్లు ఏర్పాటు చేసి సంబంధిత మొత్తం చెల్లించిన తరువాతనే ఇక్కడ వాహనాలను రోడ్డుపైకి అనుమతిస్తారు. రెండు టోల్ బూత్ల మధ్య సాధారణంగా 60 కిలోమీటర్ల దూరం ఉంటుంది. అంతకంటే తక్కువ దూరంలోనూ ఉండే అవకాశముంది. ఆ దూరాన్ని బట్టి ట్యాక్స్ వసూలు చేస్తారు. ప్రతి ఏటా ఏప్రిల్ 1న అవసరాన్ని బట్టి టోల్ ధరలను పెంచుతున్నారు.

**సాఫీ ప్రయాణానికి పన్ను!**

టోల్ అనేది మనం పొందుతున్న సేవలకు చెల్లిస్తున్న ఓ పరోక్ష పన్ను. నాణ్యమైన, గుంతలు లేని రహదారిని వినియోగించి ప్రయాణం సాఫీగా చేస్తున్నందుకు చెల్లించే రుసుము. రోడ్లను అభివృద్ధి చేసేందుకు నిధులు సమకూర్చుకోవడం కోసం టోల్ వసూలు చేస్తారు. కేవలం రోడ్లు వేయడమే కాదు.. వాటి మరమ్మతులు, నిర్వహణ కోసం కూడా టోల్ నిధులను ఖర్చు చేస్తారు. ఏళ్ల తరబడి టోల్ వసూలు చేయడం వల్ల ఆ రోడ్డు వేయడానికి చేసిన ఖర్చు వసూలవుతుంది. ఈ మొత్తాన్ని ఎన్హెచ్ఏఐ తీసుకొని రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్లు, ప్రైవేటు వ్యక్తులు, సంస్థలకు చెల్లింపులు చేస్తుంది. టోల్ చెల్లించిన తరువాత ప్లాజా సిబ్బంది వాహనదారులకు రశీదు ఇస్తారు. టోల్గేట్ వసూలు చేసే దగ్గర టో వెహికల్, తాగునీరు, మరుగుదొడ్లు, అత్యవసర సేవలు, అగ్నిప్రమాద నియంత్రణ సౌకర్యాలుంటాయి.


**ఫాస్టాగ్ రాకతో తగ్గిన రద్దీ**

టోల్ప్లాజాల వద్ద వాహనాల రద్దీని తగ్గించేందుకు ఫాస్టాగ్ను ప్రవేశపెట్టారు. నగదు రహిత లావాదేవీలు చేసేందుకు ఫాస్టాగ్ ఉపయోగపడుతుంది. ఒక స్టిక్కర్లా కనిపించే ఫాస్టాగ్ను మొబైల్ నంబర్లా రీఛార్జ్ చేసుకోవచ్చు. ఈ ఫాస్టాగ్ను కొన్ని మొబైల్ యాప్లు, టోల్ప్లాజా కేంద్రాల వద్ద విక్రయిస్తారు. మనం టోల్గేట్ వద్దకు వెళ్లగానే అక్కడి స్కానర్లు ఫాస్టాగ్ను రీడ్ చేస్తాయి. రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ ద్వారా నిర్దేశిత టోల్ మొత్తం అందులో నుంచి కట్ అవుతుంది. ఈ ఫాస్టాగ్ల కారణంగా టోల్గేట్ల వద్ద రద్దీ బాగా తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఫాస్టాగ్ లేని వాహనదారుల నుంచి రెట్టింపు టోల్ మొత్తాన్ని వసూలు చేస్తున్నారు. ఏవైనా కారణాల వల్ల టోల్ ప్లాజాల దగ్గర 100 మీటర్ల కన్నా ఎక్కువ క్యూ ఉన్నట్లైతే వాహనదారులు టోల్ ఫీజు చెల్లించకుండా ముందుకు వెళ్లిపోవచ్చు. టోల్ ప్లాజా నుంచి 100 మీటర్ల దూరంలో ఎల్లో లైన్ ఉంటుంది. ఆ ఎల్లో లైన్ దాటి వాహనాలు క్యూలో ఉంటే టోల్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. అంతేకాదు... టోల్ ప్లాజాల దగ్గర ఏవైనా సాంకేతిక సమస్యలు ఉన్నా వాహనదారులు టోల్ ఫీజు చెల్లించకుండా వెళ్లిపోవచ్చని గతంలోనే కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది.

**వీరికి మినహాయింపు**

దేశంలోని టోల్ ప్లాజాల వద్ద రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రులు, స్పీకర్లు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, న్యాయమూర్తులు, ఆర్మీ, పోలీసు అధికారులు ప్రయాణించే అధికారిక వాహనాలకు మినహాయింపు ఉంటుంది. అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలు, అంతిమయాత్ర వాహనాల నుంచి టోల్ తీసుకోరు. టోల్ ప్లాజాకు 20 కిలోమీటర్ల పరిధిలో ఆర్టీవో ఆఫీసులో రిజిస్టర్ అయిన వాహనాలకు స్థానికులు ట్యాక్స్ మినహాయింపు పొందవచ్చు. అందుకోసం దరఖాస్తు చేసుకొని సంబంధిత పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. స్థానిక వాహనాలకు తక్కువ ఖర్చుతో టోల్పాస్లు ఇస్తారు.


Flu Alert H3N2 ఇన్ఫ్లూయెంజా



♦ కోవిడ్-19లాగా ఉంటుంది.
♦ ప్రస్తుతం ఇండియాలో ఎక్కువగా ఉంది.
ఇన్ఫ్లూయంజా-ఎ సబ్టైప్ H3N2

లక్షణాలు
♦ గొంతునొప్పి
♦ జ్వరం 3-5 రోజులు
♦ దగ్గు 3 వారాలు
♦ ఆయాసం (కొద్దిమందిలో)
♦ చలి, వాంతులు, ముక్కుకారడం, తుమ్ములు



తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేయవలసినవి :
♦ హ్యాండ్వాష్
♦ ఫేస్మాస్క్
♦ గుంపులకు దూరంగా ఉండాలి.
♦ తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు చేయి అడ్డం పెట్టుకోవాలి
♦ ఎక్కువ నీరు తాగాలి.
♦ జ్వరం, ఒళ్ళు నొప్పులు ఉంటే పారాసెట్మాల్ ట్యాబ్లెట్లు వేసుకోవాలి.




చేయకూడనివి
♦ షేక్హ్యాండ్ ఇవ్వరాదు.
♦ పబ్లిక్లో ఉమ్మివేయరాదు.
♦ యాంటిబయాటిక్స్ & మెడిసిన్
డాక్టర్ని సంప్రదించిన తర్వాత తీసుకోవాలి.

జాగ్రత్తలు తీసుకుందాం... ఆరోగ్యంగా ఉందాం...

జనవిజ్ఞాన వేదిక (ఆం.ప్ర) - ప్రొద్దుటూరు
ఫోన్స్:9705432038, 7000164898, 8885834586

## పియూష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ భారతీయ విదేశీ వాణిజ్య సంస్థ (ఐఐఎఫ్టి) శాశ్వత కాంపస్ నిర్మాణానికి స్థల పరిశీలనలో భాగంగా కాకినాడ జిల్లాకు విచ్చేసిన కేంద్ర బృందం ప్రతినిధి పీయూష్ కుమార్ ఇతర సభ్యులను బుధవారం కాకినాడ జేఎన్టీయూలో తాత్కాలింగా ఏర్పాటుచేసిన ఐఐఎఫ్టి కార్యాలయంలో జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా, జాయింట్ కలెక్టరు ఎస్. ఇలక్కియ, జేఎన్టియు వైస్ ఛాన్స్ లర్ ఆర్జేపీ ప్రసాదురాజుతో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. కేంద్రం బృందం ప్రతినిధి పీయూష్ కుమార్ జిల్లాలో పర్యటన, క్షేత్రస్థాయి వివరాలను ఈ సందర్భంగా కలెక్టరు, జేసీ లతో చర్చించారు. అనంతరం జేఎన్టీయూ ప్రాంగణంలో ఉన్న డా.బిఆర్. అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీని కేంద్ర బృందం సభ్యులు..జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ పర్యటనలో ఐఐఎఫ్టీ రిజిస్టర్ డా.పి.కె. గుప్తా, కాకినాడ ఐఐఎఫ్టీ సెంటర్ హెడ్ రవీంద్ర సారథి, ఓఎస్డీ బాబురావు నాయుడు ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ మార్కెటింగ్ కమిషనర్ రాహుల్ పాండే 31న జిల్లాలో పర్యటన


**విజయనగరం:** రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్, మార్క్ ఫెడ్ ఎం.డి. రాహుల్ పాండే శుక్రవారం జిల్లాలో పర్యటించనున్నట్టు ఆ శాఖ సహాయ సంచాలకులు వై వి శ్యాంకుమార్ తెలిపారు. తన పర్యటనలో భాగంగా జిల్లాలో పలు మార్కెట్ యార్డులు, రైతుభరోసా కేంద్రాలు, రైతుబజార్‌లను కమిషనర్ సందర్శిస్తారని, జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కార్యకలాపాలపై సమీక్షిస్తారని పేర్కొన్నారు. కమిషనర్ రాహుల్ పాండే తొలుత విజయనగరం మార్కెట్ యార్డును సందర్శించి అనంతరం అక్కడే జిల్లాలో మార్కెటింగ్ శాఖ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం ఆర్ అండ్ బి రైతుబజార్‌ను సందర్శిస్తారని, నెల్లిమర్ల మండలం గుషిణిలోని ఎం.పి.ఎఫ్.సి. గోడౌన్‌ను సందర్శిస్తారని పేర్కొన్నారు. భోగాపురంలోని వేబ్రిడ్జిని, పూసపాటిరేగ మండలం కొప్పెర్లలో రైతుభరోసా కేంద్రాన్ని సందర్శించి అనంతరం విశాఖ వెళతారని పేర్కొన్నారు.

## పేదలకు చీరలు బియ్యము పంపిణీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గవరపాలెం శ్రీ నూకంబిక అమ్మవారు ఆలయం సమీపంలో కాశి బాబా గుడి వద్ద గురువారం దివంగత మళ్ల భువనేశ్వరావు జయంతి సందర్భంగా బుద్ధ భూలోకనాయుడు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, 100 మందికి పేదలకు చీరలు బియ్యం పంపిణీ చేశారు. ఈ క్యాంపులో డాక్టర్లులు రాజేష్ జోగి నాయుడు, విల్లూరు జోగేష్ రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పివి రమణ, కొణతాల శ్రీనివాసరావు, బుద్ధ సన్నప్పరావు, కొణతాల ప్రసాదు, యల్లపు వాసు, పెంటకోట నాయుడు, ఆళ్ల నాయుడు కోరుబిల్లి పరి, తదితరులు పాల్గొన్నారు.

## 10వ వార్డులో ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 10వ వార్డులో ఎస్ ఐ జి నగర్, ఇంద్రానగర్ రామాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల వెంకట్రావు, స్థానిక వార్డ్ వైకాపా ఇన్చార్జ్ మాజీ కార్పొరేటర్ జగుపల్లి జయ అప్పలరాజు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయనతోపాటు స్థానిక వైకాపా నాయకులు, కార్యకర్తలు స్థానిక గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# భారీగా 3వేలను దాటిన కరోనా కేసులు



భారతదేశంలో మళ్ళీ కరోనా ఆందోళన కొనసాగుతుంది. దేశంలో కరోనా కేసులు రోజురోజుకు పెరుగుతున్న పరిస్థితి అందరినీ భయాందోళనకు గురిచేస్తుంది. భారతదేశంలో గత 24 గంటల్లో 3,016 తాజా కరోనా వైరస్ కేసులు నమోదయ్యాయి. నిన్నటితో పోలిస్తే ఒక్కసారిగా 40% కేసులు పెరగడం ఆందోళన కలిగిస్తుంది. రోజువారి పాజిటివిటీ రేటు కూడా ఒక్కసారిగా పెరిగింది. 2.7% రోజువారి పాజిటివ్ రేటు, 1.71% వారం పాజిటివిటీ రేటు నమోదయింది.

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా నవీకరించిన కరోనా డేటా ప్రకారం దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య నేడు 13,509కి పెరిగింది. ప్రస్తుతం క్రియాశీల కేసులు ఇప్పటివరకు మొత్తం నమోదైన కేసులలో 0.03% గా ఉన్నాయి. ఇదిలా ఉంటే జాతీయ కోవిడ్ రికవరీ రేటు కూడా 98.78 శాతంగా నమోదయింది. గత ఐదు నెలలుగా బాగా తగ్గిన కరోనా కేసులు మళ్లీ ప్రస్తుతం పెరగడం ఆందోళనగా మారింది. ఇంకా గతేడాది అక్టోబర్ 2న 3,375 కరోనా కేసులు నమోదు కాగా మళ్లీ ఇప్పుడు కరోనా కేసులు మూడువేల మార్కును దాటింది.

ఇక దేశంలో తాజాగా 15 కరోనా మరణాలు సంభవించాయి. మహారాష్ట్రలో ముగ్గురు, ఢిల్లీలో ముగ్గురు, హిమాచల్ ప్రదేశ్లో గత 24 గంటల వ్యవధిలో ఒకరితోపాటు, కేరళలో సవరించిన డేటా తో 8మంది మరణాలు కలిపి 15మరణాలు నమోదు అయినట్టుగా సమాచారం. ఇదిలా ఉంటే నేడు దేశవ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వాడవాడలా శ్రీరామ కళ్యాణం వైభవంగా జరుగుతుంది. పెరుగుతున్న కరోనా కేసుల నేపథ్యంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నాయి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు.

ఇప్పటికే అనేక మార్లు రాష్ట్రాలతో వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహించి మరీ కరోనా మహమ్మారి నియంత్రణకు ప్రతి ఒక్కరు పని చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సూచిస్తున్నాయి. ప్రధానంగా కరోనా కేసులు ఎక్కువగా పెరుగుతున్న రాష్ట్రాలలో టెస్టింగ్, ట్రేసింగ్ పెంచి కరోనా కట్టడి చెయ్యాలని కేంద్రం సూచిస్తుంది. ఇక తాజాగా హర్యానా సైతం కరోనా కేసుల పెరుగుదల నేపథ్యంలో తాజా మార్గదర్శకాలను విడుదల చేసింది.

# బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా అన్ని విధాలా అండగా ఉంటాం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** శృంగవక్లం గ్రామంలో అమ్మవారి జాతర సందర్భంగా ఇటీవల జరిగిన ఘర్షణల్లో మృతిచెందిన నడిపల్లి రాము కుటుంబాన్ని బుధవారం సాయంత్రం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి దాడిశెట్టి రాజా మాట్లాడుతూ ప్రభుత్వం పరంగా అన్ని విధాలా బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. కేసుకు సంబంధించి నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపేందుకు తన వంతుగా కృషి చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. దాడితో సంబంధమున్న అందరిపైనా కేసు నమోదు చేసి, అరెస్టు చేసేలా చర్యలు తీసుకుంటామని కుటుంబానికి ధైర్యం చెప్పారు. అదేవిధంగా దాడిలో గాయపడిన వారికి న్యాయం చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా బాధిత కుటుంబ సభ్యుని తల్లిదండ్రులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం బాధిత కుటుంబానికి రెండు ఎకరాల వ్యవసాయ భూమి, ఐదు సెంట్లు ఇంటి స్థలం, కుటుంబలో ఒకరికి 5వెల రూపాయల పింఛను, తల్లికి రెవిన్యూ శాఖలో ఉద్యోగం అవకాశం కల్పిస్తూ పత్రాలను మంత్రి దాడిశెట్టి రాజాతో జిల్లా కలెక్టరు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా దాడిలో గాయపడిన ఏడుగురికి రూ. 50వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అంతా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ సందర్భంగా కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు డా. మోకా పవన్ కుమార్, బండి వీరలింగేశ్వరరావు, గంగవంసుల త్రినాథ్ దేవ్, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ జె.రంగలక్ష్మీదేవి, పెద్దాపురం ఆర్డీవో జే సీతారామరావు ఇతర మండలం స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాలస్వామి ఆలయంలో అగ్ని ప్రమాదం



**ఏలూరు:** జిల్లాలోని తణుకు మండలం దువ్వలో జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో రాములవారి కళ్యాణోత్సవం నిర్వహించారు. అయితే, షాట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో అక్కడ ఏర్పాటు చేసిన చలువ పందిరిలో మంటలు చెలరేగాయి. పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఈ క్రమంలో భయాందోళనలకు గురైన భక్తులు ఆలయం బయటికి పరుగులు తీశారు. దీంతో ఎవరికీ ఎలాంటి గాయాలూ కాలేదు. భక్తులతో కలిసి స్థానికులు మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పింది.

# కేంద్రం సంచలన నిర్ణయం.. ఆ మందులు, ఆహారాలపై కస్టమ్ డ్యూటీ రద్దు..!

అరుదైన వ్యాధులతో బాధపడే రోగులకు కేంద్రం తాజా నోటిఫికేషన్ పెద్ద ఊరటను అందించనుంది. జాతీయ విధానం 2021 కింద జాబితా చేయబడిన అన్ని అరుదైన వ్యాధుల చికిత్సల వ్యక్తిగత ఉపయోగం కోసం దిగుమతి చేసుకున్న అన్ని మందులు, ప్రత్యేక వైద్య ప్రయోజనాల కోసం దిగుమతిచేసుకునే ఆహారంపై ప్రాథమిక కస్టమ్స్ సుంకం నుంచి పూర్తి మినహాయింపును ప్రకటించింది.



కాంగ్రెస్ పార్లమెంటరీ సభ్యుడు శశి థరూర్ సిఫారసు మేరకు కేంద్ర ఆర్థిక మంత్రి.. నిహారిక అనే చిన్నారికి అరుదైన క్యాన్సర్ మందు కోసం ఇమ్యునోథెరపీ డ్రగ్‌పై రూ.7 లక్షల విలువైన కస్టమ్స్ డ్యూటీ మినహాయింపును అనుమతించిన తర్వాత తాజా ప్రకటన వచ్చింది. అయితే ఈ మినహాయింపు పొందటానికి ప్రభుత్వం లేదా వ్యక్తిగత దిగుమతిదారులు కేంద్ర లేదా రాష్ట్ర డైరెక్టర్ హెల్త్ సర్వీసెస్ లేదా జిల్లా మెడికల్ ఆఫీసర్ లేదా జిల్లాలోని సివిల్ సర్జన్ నుంచి సర్టిఫికేట్ సమర్పించాల్సి ఉంటుంది.

ప్రస్తుతం దిగుమతి చేసుకుంటున్న డ్రగ్స్ అండ్ మెడిసిన్స్ పై ప్రాథమిక కస్టమ్స్ సుంకం 10 శాతంగా ఉంది. అయితే కొన్ని లైఫ్ సేవింగ్ డ్రగ్స్ లేదా వ్యాక్సిన్స్ విషయంలో రేటును కేంద్రం 5 శాతానికి పరిమితం చేసింది. వెన్నెముక కండరాల క్షీణత లేదా డుచెన్ కండరాల బలహీనత చికిత్స కోసం వినియోగించే మందులు, ఆహారాలు ఖరీదైనవి. పైగా వీటిని అధికశాతం దిగిమతి చేసుకోవలసి ఉంటున్నందున కేంద్ర ప్రభుత్వం వారికి ఊరటన కల్పించే సదుద్దేశంతో సుంకం విషయంలో తాజా ప్రకటన చేసింది. వివిధ క్యాన్సర్‌ల చికిత్సలో ఉపయోగించే పెంబ్రోలిజుమాబ్ ను ప్రాథమిక కస్టమ్స్ సుంకం నుంచి పూర్తిగా మినహాయిస్తున్నట్లు కేంద్రం వెల్లడించింది. 10 కిలోల బరువున్న పిల్లలకు, కొన్ని అరుదైన వ్యాధుల చికిత్సకు ఔషధాల మోతాదును బట్టి ఏడాదికి రూ. 10 లక్షల నుంచి రూ. 1 కోటి కంటే ఎక్కువ చికిత్సకు ఖర్చవుతుంది. తాజాగా ప్రకటించిన మినహాయింపు వల్ల రోగులకు చాలా ఖర్చు తగ్గుతుందని, ఇది వారికి పెద్ద ఉపశమనాన్ని అందించటంలో తోడ్పడుతుందని మంత్రిత్వశాఖ తెలిపింది.

## జగన్ సర్కార్ కీలక నిర్ణయంతో పెరిగిన ఆస్తి పన్నులు వసూలు

గౌరవ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఏపి స్పెషల్ సిఎస్ రాష్ట్ర ప్రజలకు ప్రాపర్టీ టాక్స్ బకాయిల వడ్డీ మినహాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం అందరికీ తెలిసిందే.

ఆస్తిపన్ను బకాయిలు ఉన్నవారికి ప్రయోజనం కల్పించేలా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

సామాన్య ప్రజలు ఈ అవకాశాన్ని ఎక్కువగా ఉపయోగించుకున్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి గత ఏడాది కంటే అదనంగా 511.80 కోట్ల పైచిలుకు ఆదాయం లభించింది.

ఏపీలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆస్తిపన్ను చెల్లించని వారికి ప్రభుత్వం ఇచ్చిన ఆఫర్ విజయవంతం అయ్యింది... ఈ ఆర్థిక సంవత్సరం లో ఆస్తిపన్నుపై విధించిన వడ్డీని మినహాయిస్తూ కీలక ప్రకటన ముఖ్యమంత్రి సీఎం జగన్ ఆదేశాలతో స్పెషల్ సిఎస్ వై శ్రీ లక్ష్మి విడుదల చేసిన విషయం తెలిసిందే. వడ్డీ మినహాయించుకుని వాస్తవ ఆస్తిపన్నును వారు చెల్లిస్తే సరిపోవడం తో ఇప్పటివరకూ ఆస్తిపన్ను చెల్లించకుండా వడ్డీ పెనాల్టీ పడిన వారందరికీ ప్రయోజనం చేకురాడంతో అనేక మంది చెల్లింపులకు ముందుకు వస్తున్నారు... దీంతో 2021-2022 ఆర్థిక సంవత్సరం లో 01-04-2021 నుండి 29-03-2022 వరకు 1334.97 కోట్ల ఆదాయం రాగ... 01-04-2022 నుండి 29-03-2023 1847.77 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చింది.... ఏదైనా 2021-2022 ఆర్థిక సంవత్సరం తో పోలిస్తే 2022-2023 ఆర్థిక సంవత్సరం లో ప్రాపర్టీ టాక్స్ చెల్లింపులతో 511.80 కోట్ల అదనపు ఆదాయం చేకురునట్లు అధికారులు గుర్తించారు..మరో రెండు రోజులు ఈ ఆఫర్ ఉన్న నేపథ్యంలో మరింత మంది ఈ అవకాశం ఉపయోగించుకునే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు దీంతో రెవెన్యూ మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు కనిపిస్తుంది..

ప్రతీ రోజా వచ్చిన ఆదాయ వివరాలను ఇలా ఉన్నాయి.

17-03-2023 నుండి 29-03-2023 వరకు 305.08 కోట్ల ఆదాయం ప్రభుత్వ ఖజానా కి వచ్చింది...

అందులో

25-03-2023 తేదీన 25.23 కోట్ల ఆదాయం వచ్చింది.
27-03-2023 తేదీన 40,10 కోట్ల ఆదాయం వచ్చింది.
28-03-2023 తేదీన 48.83 కోట్ల ఆదాయం వచ్చింది.
29-03-2023 తేదీన 62.24 కోట్ల ఆదాయం వచ్చింది.

## యూపీ మాఫియాకు యోగీ ఆదిత్యనాథ్ స్ట్రాంగ్ వార్నింగ్..!



యూపీలో ప్రజలు శాంతి, సంబరాల్ని కోరుకుంటున్నారని, మాఫియాను కాదని సీఎం యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. తమకు మాఫియా అక్కర్లేదన్నారు. తాజాగా గ్యాంగ్ స్టర్ అతీక్ అహ్మద్ కు ఓ పాత కేసులో కోర్టు యావజ్జీవ శిక్ష విధించిన సందర్భంగా యోగీ ఈ వ్యాఖ్యలు చేశారు. కుషీనగర్ లో పలు అభివృద్ధి పథకాలకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన సీఎం.. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు.

భారత్ ఇకపై పెట్రోల్, డీజిల్ దిగుమతులపై ఆధారపడే పరిస్థితి లేదని, దేశీయంగా తయారయ్యే ఇథనాల్ పై దృష్టిసారిస్తున్నట్లు యూపీ సీఎం యోగి తెలిపారు. కుషీనగర్ లో ఇథనాల్ ప్లాంట్ల ఏర్పాటుకు ఓ పారిశ్రామిక వేత్తల బృందం ప్రయత్నిస్తోందన్నారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవసరమైన సాయం అందిస్తామన్నారు. ఈ ప్లాంట్ కు అవసరమైన మానవ వనరుల కోసం స్థానికంగా ఉన్న ఐటీఐలు, కాలేజీలతో కనెక్ట్ చేస్తున్నట్లు యోగీ వెల్లడించారు. పీఎం-సీఎం ఇంటర్న్ షిప్ కార్యక్రమం కింద ఈ ప్లాంట్ కు ఎంపికైన వారికి సగం జీతం కేంద్రం ఇస్తుందని, మిగతా సగం రాష్ట్రం సమకూరుస్తుందన్నారు. కుషీనగర్ లో త్వరలో అంతర్జాతీయ విమానాశ్రయం రాబోతోందని యోగీ పేర్కొన్నారు. సింగపూర్, బ్యాంకాక్, దక్షిణాసియా దేశాలు, శ్రీలంక, అరబ్ దేశాల నుంచి ఇక్కడికి ప్రయాణికుల డిమాండ్ ఎక్కువగా ఉందన్నారు. శ్రీరాముడు తొలిసారి సీతను తీసుకుని కుషీనగర్ మీదుగానే అయోధ్యకు వెళ్లినట్లు యోగీ వెల్లడించారు. అలాగే బుద్ధుడి మహాపరినిర్వాణ స్థలం కూడా ఇదేనన్నారు. ఇక్కడి పవనగర్ తో జైన తీర్థాంకరుడు మహావీరుడికి అనుబంధం ఉందన్నారు.

## బావిలో పడిపోయిన భక్తులు .. కొనసాగుతోన్న సహాయక చర్యలు



**ఇండోర్:** శ్రీరామనవమి వేళ ప్రమాదం జరిగింది. మధ్యప్రదేశ్ ఇండోర్ స్నేహ నగర్ పటేల్ నగర్ శ్రీ బోలేశ్వర్ మహాదేవ్ ఝులేలాల్ మందిరం వద్ద ఘటన జరిగింది. దేవాలయంలోని బావి వద్ద భక్తులు పూజలు చేస్తుండగా మందిరం పైకప్పు కూలిపోయింది. దీంతో భక్తులు బావిలో పడిపోయారు. కనీసం 25 మంది భక్తులు బావిలో పడిపోగా పదిమందికి తీవ్రగాయాలైనట్లు తెలుస్తోంది.

రెస్క్యూ టీమ్ సహాయక చర్యలు చేపట్టింది. ఇప్పటివరకూ ఏడుగురిని వెలికి తీశారు. క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించారు. ఘటనపై మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కలెక్టర్, కమిషనర్లతో మాట్లాడారు, ఘటనపై విచారణకు ఆదేశించారు. పండుగ వేళ జరిగిన ఘటనతో అంతా ఉలిక్కిపడ్డారు.

# కళ్లు బాగా కనిపించాలంటే.. ఇవి కచ్చితంగా తినాలి..!



మన శరీరంలోని జ్ఞానేంద్రియాల్లో అతి ముఖ్యమైనవి కళ్లు. కళ్లు సరిగ్గా పనిచేయకపోతే.. ఏ పని సరిగ్గా చేయలేం. చదవడానికి, రాయడానికి, సాధారణ పనులు చేయడానికీ కష్టంగా మారుతుంది. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులు, కాలుష్యం, ఆహారపు అలవాట్లు, లైఫ్‌స్టైల్, మొబైల్ ఫోన్ల వాడకం కారణంగా.. దృష్టి సమస్యలతో భాదపడేవారి సంఖ్య రోజురోజుకూ ఎక్కువవుతోంది. చిన్నవయస్సులోనే కళ్లకు అద్దాలు వచ్చేస్తున్నాయి. కంటి చూపును కాపాడుకోవడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకుంటూ.. మీ డైట్‌లో కొన్ని పోషకాలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. కొన్ని విటమిన్లు, మినరల్స్ కంటి చూపును కాపాడటానికి ఇవి యాంటీఆక్సిడెంట్స్‌గా పనిచేస్తాయి. ఇవి కణాలు, కణజాలాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. కంటి సమస్యలను నెమ్మదిగా తగ్గించడానికి తోడ్పడతాయి. దృష్టి సమస్యలతో బాధపడేవారు, కంటి చూపును రక్షించుకోవాలనుకునేవారు.. వారి డైట్ ఏ పోషకాలు చేర్చుకోవాలో

**లుటిన్, జియాక్సంతిన్..** లుటిన్, జియాక్సంతిన్ మన కంటిలో ఉండే.. కెరోటినాయిడ్లు. ఇవి సూర్యరశ్మి నుంచి కంటిని రక్షిస్తాయి. ఇవి లైట్ ఫిల్టర్‌గా పనిచేస్తాయి, యూవీ కిరణాల వల్ల కంటి కణజాలాలు దెబ్బతినకుండా కాపాడతాయి. అరోగ్యకరమైన కంటి కణాలకు హాని చేసే ఫ్రీ రాడికల్స్, అన్‌స్టేబుల్ మాలిక్యూల్స్ నుంచి జియాక్సంతిన్ రక్షిస్తుంది. లుటిన్ జియాక్సంతిన్ పొందడానికి.. మీ డైట్‌లో ముదరు ఆకుపచ్చ కూరలు, గుడ్లు, పసుపు, ఆరెంజ్ రంగు పండ్లు, బ్రోకలీ, మొక్కజొన్న, బఠానీ, కాలే వంటి ఆహార పదార్థాలు తీసుకోండి.

**విటమిన్ సీ..** విటమిన్ సీని ఆస్కార్బిక్ యాసిడ్ అని కూడా అంటారు. విటమిన్ సి ఆక్సిజన్ తీసుకోవడం, కంటి లోపల ఆక్సిజన్ తక్కువ స్థాయిని నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. లెన్స్, విట్రస్‌లో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి, కంటి శుక్లాలం ప్రమాదాన్ని తగ్గించడానికి విటమిన్ సి సహాయపడుతుంది. విటిమిన్ సి అధికంగా ఉండే... కివి, క్యాప్సికమ్, టమాటా, బ్రోకలీ, పాలకూర, జామ కాయ, సిట్రస్ పండ్లు, ద్రాక్ష పండ్లు మీ ఆహారంలో చేర్చుకోండి.

**విటమిన్ ఇ..** విటమిన్ ఇ ఫ్రీ-రాడికల్స్ నుంచి కళ్లను రక్షిస్తుంది. యూవీ కిరణాల నుంచి కంటిని కాపాడుతుంది. విటమిన్ ఇ పొందడానికి మీ ఆహారంలో వెజిటబుల్ ఆయిల్, నట్స్, గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్, చిలగడదుంప, అవకాడో, తృణధాన్యాలు తీసుకోండి.

**విటమిన్ ఏ..** మన శరీరంలో బీటా కెరోటిన్ విటమిన్ ఏగా మారుతుంది. ఇది కంటిచూపునకు తోడ్పడే విటమిన్. రక్తనాళాల్లో మ్యూకస్ అనే పొరను రక్షిస్తుంది. రెటీనాలో వర్ణద్రవ్యాల్ని ఏర్పరచడానికి ఉపయోగపడుతుంది. విటమిన్ ఏ పొందడానికి బొప్పాయి, క్యారెట్, ఆకుకూరలు, గుడ్లు, చేపనూనె, పాలు, పసుపు పచ్చని పండ్లు,కూరగాయలు (గుమ్మడి పండు, జామ పండు), వెన్న, టొమాటో మీ ఆహారంలో చేర్చుకోండి.

**ఫ్యాటీ యాసిడ్స్..** ఫ్యాటీ యాసిడ్స్ కళ్లకు, మెదడుకు మేలు చేస్తాయి. మీరు ఫ్యాటీ యాసిడ్స్ పొందాలనుకుంటే.. సాల్మన్, సార్డినెస్, అవిసె గింజలు, సోయాబీన్స్, చియా సీడ్స్, అక్రోట్లు, సోయాబీన్స్, గుడ్లు, పాల ఉత్పత్తులు, వాల్‌నట్‌లను మీ డైట్‌లో చేర్చుకోండి.

**జింక్..** జింక్ కంటిలో ఎక్కువగా ఉంటుంది. ఎక్కువగా రెటీనా, కోరోయిడ్, రెటీనా కింద ఉన్న వాస్కులర్ టిష్యూ పొరలో ఉంటుంది. ఇది లివర్ నుంచి రెటీనాకు విటమిన్ ఏ తీసుకురావడానికి సహాయపడుతుంది. రెడ్ మీట్, చికెన్, షేల్స్, సాల్మన్ చేపలు, గుడ్లు, సీ ఫుడ్, చిలగడ దుంప, శనగలు, నట్స్, బీన్స్, సోయా, పాలు, పాల ఉత్పత్తులు, తృణధాన్యాలలో జింక్ సమృద్ధిగా లభిస్తుంది.

# వేసవిలో ప్రతిరోజూ అరటిపండు తినాలి



మీ రోజువారీ ఆహారంలో అరటిపండ్లను చేర్చుకోండి. ఇది అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇది చర్మంపై అద్భుతమైన ప్రభావాలను చూపుతుంది. మీ ఆహారంలో అరటిపండ్లను చేర్చుకోవడం వల్ల మీలో శక్తిని నింపుతుంది. వేసవిలో అరటిపండ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుందాం.

వేసవి వచ్చేసింది. ఈ సమయంలో ప్రత్యేక ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలి. అటువంటి పరిస్థితులలో, ఆహారం యొక్క పాత్ర పెరుగుతుంది. ఈ సమయంలో శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మరియు మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచే వాటిని ఎక్కువగా తినాలి.

వేసవిలో కూడా పండ్లు తింటారు. మీరు కూడా ఈ సీజన్‌లో మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే, మీ రోజువారీ ఆహారంలో అరటిపండ్లను చేర్చుకోండి. ఇది అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇది చర్మంపై అద్భుతమైన ప్రభావాలను చూపుతుంది. మీ ఆహారంలో అరటిపండ్లను చేర్చుకోవడం వల్ల మీలో శక్తిని నింపుతుంది. వేసవిలో అరటిపండ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుందాం.

అరటిపండ్లు శక్తి యొక్క శక్తి కేంద్రాలు. ఇది కార్బోహైడ్రేట్ల యొక్క అద్భుతమైన మూలం. అరటిపండ్లు తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. దీన్ని ప్లే చేయడం ద్వారా మీరు రోజంతా శక్తితో నిండి ఉంటారు. ఉదయం ఆఫీసుకు లేదా కాలేజీకి వెళ్లేటప్పుడు అరటిపండు తినడం వల్ల రోజంతా ఎనర్జిటిక్‌గా ఉంటుంది.

ఒత్తిడిని తగ్గించుకోవడానికి ఒత్తిడికి అరటిపండు చాలా మేలు చేస్తుంది. ఇందులో ట్రిప్టోఫాన్ అనే పదార్థం ఉంటుంది. ఇది శరీరంలో సెరోటోనిన్ ఉత్పత్తి చేయడానికి పనిచేస్తుంది. సెరోటోనిన్ ఒత్తిడిని తగ్గించడంలో బాగా ఉపయోగపడుతుంది. అంటే మీరు అరటిపండు తింటే ఒత్తిడి మిమ్మల్ని కూడా ప్రభావితం చేయదు.

గుండెను ఫిట్‌గా ఉంచుతుంది గుండె సమస్యలు రాకుండా ఉండాలంటే రోజూ అరటిపండ్లు తినండి. ఇందులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది గుండె సక్రమంగా పనిచేయడానికి సహాయపడుతుంది. అరటిపండులో విటమిన్ బి6 కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది గుండెకు కూడా మేలు చేస్తుంది.

ముఖాన్ని కాంతివంతం చేస్తుంది మీరు చర్మ సంబంధిత సమస్యలతో బాధపడుతుంటే అరటిపండ్లు చాలా మేలు చేస్తాయి. ఇది మీ చర్మ సమస్యలను దూరం చేస్తుంది. అరటిపండ్లు తినడం వల్ల ముఖం కాంతివంతంగా మారుతుంది మరియు చర్మం కాంతివంతంగా మారుతుంది.

జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది అరటిపండ్లు తినడం వల్ల జీర్ణ సమస్యలను దూరం చేసుకోవచ్చు. మీరు మలబద్ధకం, అసిడిటీ మరియు అజీర్ణం వంటి సమస్యలతో పోరాడుతున్నట్లయితే, అరటిపండ్లు తినడం ప్రయోజనకరంగా ఉంటుంది.

అరటిపండుతో ఎముకలు కూడా దృఢంగా ఉంటాయి : ఎముకలు దృఢంగా ఉండాలంటే అరటిపండు తినడం చాలా ముఖ్యం. ఇందులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది, ఇది ఎముకల పెరుగుదలకు సహాయపడుతుంది.

# పుచ్చకాయ తినండి, కానీ విత్తనాలు పారేయకండి



వేసవి కాలం వచ్చిందంటే చాలా ప్రాంతాల్లో రోడ్డు పక్కన పుచ్చకాయలు అమ్ముతుండటాన్ని మనం గమనిస్తుంటాం. కొన్ని పుచ్చకాయ జ్యూస్ దుకాణాలు కూడా చాలా చోట్ల కనిపిస్తాయి. కారణం ఎండ నుంచి మనల్ని మనం రక్షించడంలో పుచ్చకాయ పండు ఎంతగానో సహకరిస్తుంది. పుచ్చకాయలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి.

పుచ్చకాయ వల్ల కలిగే ప్రయోజనాల గురించి మనందరికీ తెలుసు. మనం తరచూ తిని విసిరేసే పుచ్చకాయ పండులోని గింజల్లో ఎన్నో ప్రయోజనాలు దాగి ఉన్నాయి.

పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. వేడి వాతావరణంలో శరీరంలోని వేడి కారణంగా మన శరీరం డీహైడ్రేషన్‌కు గురైనప్పుడు నీటిని రక్షించడానికి మరియు శరీరాన్ని చల్లగా ఉంచడానికి పుచ్చకాయ పండ్లు సహాయపడతాయి. పుచ్చకాయ పండులో కేలరీలు చాలా తక్కువగా ఉన్నాయని మరియు బరువు తగ్గడానికి సహాయపడుతుందని చాలా మంది నమ్ముతారు కాబట్టి వారు ఆహారానికి బదులుగా పుచ్చకాయను తింటారు.

పైన చెప్పినవన్నీ పుచ్చకాయ మహిమే, కానీ మనకు తరచుగా తెలియకుండానే పుచ్చకాయను తిని గింజలను ఉమ్మివేస్తాము. పుచ్చకాయ గింజలో చాలా మంచి ఔషధ గుణాలున్నాయి. పుచ్చకాయ గింజలను వేయించి చిరుతిండిగా తినవచ్చు. చాలా రుచిగా ఉంటుంది. కానీ మనలో చాలా మంది పండ్లను తినేటప్పుడు పుచ్చకాయ గింజలను కింద పడేయడం అలవాటు చేసుకున్నారు. ఇక నుంచి పుచ్చకాయ పండ్లను తినే ముందు గింజలను విడిగా ఉంచి వాడాలి. మనం దానిని సద్వినియోగం చేసుకోవాలి.

మధుమేహాన్ని నియంత్రిస్తుంది పుచ్చకాయ గింజలు మధుమేహాన్ని నియంత్రించడంలో చాలా సహాయకారిగా ఉన్నట్లు కనుగొనబడింది. ఫైబర్ చాలా ఎక్కువగా ఉందని వారు పేర్కొన్నారు. ఫైబర్ మధుమేహాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది మరియు బరువు తగ్గడంలో సహాయపడుతుంది. మరియు టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఇది గొప్ప మద్దతు. ఇది వాపు వంటి సమస్యలను నివారించడానికి కూడా సహాయపడుతుంది.

అలసటను దూరం చేస్తుంది అలసట వంటి సమస్యలకు పుచ్చకాయ గింజలు మంచి ఉపశమనకారి. పుచ్చకాయలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇందులో హిమోగ్లోబిన్ అనే చాలా ముఖ్యమైన పదార్థం కూడా ఉంటుంది. ఇవి ఆక్సిజన్‌ను తీసుకెళ్లడంలో సహాయపడతాయి. శరీరంలోని అలసటను పోగొట్టేందుకు ఐరన్ ఎంతగానో సహకరిస్తుంది.. శరీరంలోని క్యాలరీలను శక్తిగా మార్చే అద్భుత పనిని ఐరన్ చేయగలదు. పుచ్చకాయ గింజల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది కాబట్టి మీరు మీ కేలరీల నుండి శక్తిని పొందవచ్చు మరియు మీ అలసట నుండి సులభంగా బయటపడవచ్చు.

గుండెకు మంచిది ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం అనేక ఆహారాలు సహజంగా అందుబాటులో ఉన్నాయి. ఒక ముఖ్యమైన ఆహార పదార్థం పుచ్చకాయ. ఇందులోని పుచ్చకాయ గింజ గుండె దృఢంగా, దృఢంగా పనిచేయడానికి సహకరిస్తుందని పేర్కొన్నారు. పుచ్చకాయ గింజలలో మోనోఅన్‌శాచురేటెడ్ మరియు పాలీఅన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ గుండెపోటుకు ప్రధాన కారణం. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి కూడా సహాయపడుతుంది.

రక్తపోటును తగ్గిస్తుంది పుచ్చకాయ గింజల్లో ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి మరియు వివిధ రకాల అమినో యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి అధిక రక్తపోటును నియంత్రించడంలో మరియు రక్త ప్రసరణను క్రమబద్ధీకరించడంలో సహాయపడతాయి. కొంతమంది వైద్యులు మనం రోజువారీ ఆహారంలో కొన్ని పుచ్చకాయ గింజలను తినమని సలహా ఇస్తారు. రక్తపోటును అదుపులో ఉంచడంలో మెగ్నీషియం కూడా ఉంటుంది.శరీరంలో మెగ్నీషియం తక్కువగా ఉంటే, పొటాషియం స్థాయి కూడా తగ్గుతుంది, తద్వారా అధిక రక్తపోటు వచ్చే అవకాశాలు ఉన్నాయి.ఈ పుచ్చకాయ పండులో మెగ్నీషియం మరియు పొటాషియం రెండూ ఉంటాయి.

కండరాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది పుచ్చకాయ గింజలు మన శరీరంలోని కండరాలను ఆరోగ్యంగా మరియు బలంగా ఉంచడంలో సహాయపడతాయి. పుచ్చకాయ గింజలు చాలా ముఖ్యమైన పోషకాలను కలిగి ఉంటాయి. ఇది మన కండరాలలోని సమస్యలను సరిదిద్ది కండరాలకు తక్షణ మెరుగుదలను అందిస్తుంది. జిమ్‌కు వెళ్లేవారి వల్ల కండరాల నొప్పులు మరియు గాయాలకు పుచ్చకాయ గింజలు చాలా సహాయపడతాయి. ఇందులోని మెగ్నీషియం కండరాల పెరుగుదలకు మేలు చేస్తుంది. జీవక్రియ రేటు ఎక్కువగా ఉంటుంది. జిమ్‌కి వెళ్లే వారిలో మెటబాలిజం చాలా ఎక్కువగా ఉంటుందని గమనించాలి.

కొవ్వు తగ్గించడానికి పుచ్చకాయ గింజల్లో సిట్రులిన్ అనే రసాయనం ఉంటుంది. ఇది శరీరంలో మెటబాలిజం స్థాయిని పెంచి, ఇందులోని అమినో యాసిడ్ శరీరంలో అనవసర ప్రదేశాల్లో నిల్వ ఉన్న కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది. ఈ విత్తనాల్లో కేలరీలు చాలా తక్కువ. కాబట్టి మీరు మీ కిబుల్‌కి బదులుగా ఈ రకమైన విత్తనాలను తింటే, మీరు మంచి ఫలితాలను పొందుతారు. గింజల గిన్నెలో కేవలం 150 కేలరీలు ఉంటాయి కాబట్టి మీ బరువు తగ్గించే ప్రయత్నాల్లో మీకు ఎలాంటి సమస్యలు ఉండవు. 158 కేలరీలు దాదాపు 400 కేలరీల విత్తనాలు.

మెదడు కార్యకలాపాలను పెంచడానికి పుచ్చకాయ గింజల్లో ఫోలేట్ అనే యాసిడ్ పుష్కలంగా ఉంటుంది. దీనిని ఫోలిక్ యాసిడ్ లేదా విటమిన్ బి9 అంటారు. ఈ రకమైన విటమిన్ మెదడు పనితీరుకు చాలా సహాయకారిగా ఉంటుంది మరియు గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా శరీరానికి విటమిన్ బి9ని ఎక్కువగా చేర్చుకోవాలని వైద్యులు సిఫార్సు చేస్తున్నారు. ఈ పుచ్చకాయ గింజలో అవి పుష్కలంగా ఉంటాయి మరియు ఇందులోని పొటాషియం ఆలోచన, జ్ఞాపకశక్తి మొదలైన వాటిలో పెద్ద పాత్ర పోషిస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉన్నాయి, ఇది మెదడు దెబ్బతినకుండా కాపాడుతుంది.

# ఈ జ్యూస్ తాగిన 30 నిమిషాల్లో.. చక్కెర స్థాయిలు తగ్గుతాయ్..!



ప్రపంచవ్యాప్తంగా ఎక్కువమంది ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్య.. డయాబెటిస్. ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫౌండేషన్ అంచనా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా.. అర బిలియన్ కంటే ఎక్కువ మంది పెద్దలు డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. 2030 నాటికి, 640 మిలియన్ల కంటే ఎక్కువ మంది డయాబెటిస్ పేషెంట్స్ ఉంటారని అంచనా వేస్తోంది. 2019,లో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.5 మిలియన్ల మంది డయాబెటిస్ కారణంగా మరణించారు. బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుకోకపోతే.. కిడ్నీ, కళ్లు,గుండె సమస్యలు, ఊపిరితిత్తుల సమస్యలు, కంటి సమస్యలు వచ్చే ముప్పు పెరుగుతుంది. వీటిని దృష్టిలో ఉంచుకుని రక్తంలోని చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గించడానికి కాకరకాయ అద్భుతంగా పనిచేస్తుందని చెబుతున్నాయి.

కాకారకాయ జ్యూస్ తాగడం వల్ల కేవలం 30 నిమిషాల్లో రక్తంలోని చక్కెర స్థాయిలు తగ్గుతాయి. అదే సమయంలో, జ్యూస్ తాగిన గంటన్నర తర్వాత.. రక్తంలోని చెక్కర స్థాయిలు మరింత తగ్గి, సాధారణ స్థాయికి చేరుకుంటాయని స్పష్టం చేసింది.

కాకరకాయలో యాంటీ డయాబెటిక్ లక్షణాలు ఉన్నాయి. దీనిలోని ట్రైటెర్పెన్, ప్రొటైడ్, స్టెరాయిడ్, ఆల్కలాయిడ్, అకర్బన, లిపిడ్ , ఫినోలిక్ సమ్మేళనాల రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి. ఇవి డయాబెటిస్ మెల్లిటస్‌ను మూలం నుంచి నిర్మూలించడంలో సహాయపడతాయి.

**న్యాచురల్ ఇన్సులిన్..** కాకరకాయలో ఇన్సులిన్‌లా పని చేసే పోషకాలు ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఇవి గ్లూకోజ్‌ను ఉపయోగించుకోవడానికి.. కణాలకు సహాయపడతాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతాయి.

**ఈ పోషకాలు ఉంటాయి..** ఒక కప్పు (94 గ్రా) కాకరకాయలో ఫైబర్: 2 గ్రా, విటమిన్ సి: 93%, విటమిన్ ఎ 44%, ఫోలేట్ 17%, పొటాషియం 8%, జింక్ 5%, ఐరన్ 4% ఉంటుంది.

**ఎలా తీసుకోవాలి..** కాకరకాయ ప్రయోజనాలు పొందాలంటే రోజూ ఉదయాన్నే ఒక కప్పు జ్యూస్ తాగాలని నిపుణులు చెబుతున్నారు. దీన్ని రకరకాలుగా వండుకుని, సూప్‌గా చేసుకుని మీ డైట్‌లో తీసుకోండి.

# ఈ సమస్యలు ఉన్నవారు జామపండు తినకూడదు



జామపండుతో లాభాలతో పాటు నష్టాలు కూడా ఉన్నాయి. పరిమితికి మించి తీసుకుంటే అమృతం కూడా విషమైన మాదిరిగానే జామపండును కూడా అతిగా తినడం..

ఎంతో ఇష్టంగా తినే పండ్లలో జామ పండు కూడా ఒకటి. సీజన్‌తో సంబంధం లేకుండా ఏడాది పొడవునా లభించే జామపండును తింటే అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు మన సొంతం. జామపండులో ఉండే ఫైబర్, ప్రొటీన్, విటమిన్ సి, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు వంటి పలు పోషకాలు మన శరీరానికి ఎంతగానో మేలు చేస్తాయి. అయితే జామపండుతో లాభాలతో పాటు నష్టాలు కూడా ఉన్నాయి. పరిమితికి మించి తీసుకుంటే అమృతం కూడా విషమైన మాదిరిగానే జామపండును కూడా అతిగా తినడం మంచిది కాదు. ముఖ్యంగా కొన్ని రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడే వారు ఈ పండ్లను తీసుకోవడం అసలు మంచిది కాదు. జామపండులోని పోషక గుణాలు వారి సమస్యలను తీవ్రతరం చేసే ప్రమాదం ఉంది.

**జీర్ణ సమస్యలు:** నిత్యం కడుపు ఉబ్బరం, అజీర్తి వంటి జీర్ణ సమస్యలతో బాధపడేవారు జామపండ్లకు దూరంగా ఉండాలి. ఇందులో ఉండే ఫ్రక్టోజ్, విటమిన్ సి కారణంగా తినగానే కడుపు ఉబ్బినట్లు అనిపిస్తుంది. ఫలితంగా కడుపు ఉబ్బరం మరింత ఎక్కువవుతుంది.

**జలుబు, దగ్గు:** జలుడు, దగ్గుతో బాధపడుతున్న వారు కూడా జామపండ్లకు దూరంగా ఉండాలి. లేకపోతే జలుబు ప్రభావం మరింత ఎక్కువుతుంది. మరీ ముఖ్యంగా రాత్రి పడుకునే ముందు జామ పండును తింటే జలుగు మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది.

**డయాడెటిక్స్:** షుగర్ పేషెంట్స్ జామ పండుకు దూరంగా ఉంటే మంచిది. జామలో సహజంగా ఉండే చక్కెర వల్ల డయాబెటిక్ పేషెంట్స్ రక్తంలో షుగర్ లెవెల్స్ పెరిగే ప్రమాదం ఉంది. అందువల్ల పరిమితంగా జామపండును తినాలి.

# వేసవిలో అద్భుతమైన జ్యూస్



దానిమ్మలో పోషక పదార్థాలు మినరల్స్, విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అందుకే దానిమ్మ క్రమం తప్పకుండా తీసుకుంటే చాలా రకాల అనారోగ్య సమస్యలు దూరం చేయవచ్చు. దానిమ్మ ఆరోగ్యపరంగానే కాకుండా..రుచిలో కూడా అద్భుతమే.

దానిమ్మను చాలా మంది ఆరోగ్యం దృష్టితోనే చూస్తుంటారు. కానీ దానిమ్మతో బరువు అద్భుతంగా తగ్గించుకోవచ్చని అందరికీ తెలియదు. ఎందుకంటే ఇందులో ప్రొటీన్లు ఎక్కువగా ఉండి కేలరీలు తక్కువగా ఉంటాయి. మరోవైపు దానిమ్మలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉన్నందున కడుపు ఎక్కువ సేపు నిండుగా ఉంటుంది. దానిమ్మ జ్యూస్ తాగితే కడుపు నిండుగా ఉండి ఎక్కువసేపు ఆకలేయదు. దాంతో అనారోగ్యకరమైన స్నాక్స్‌కు దూరంగా ఉంటారు. దానిమ్మ రసంలో పంచదార, విటమిన్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉండే పంచదార, విటమిన్లు, మినరల్స్‌తో కలిసి సులభంగా జీర్ణమౌతుంది. అందుకే దానిమ్మ జ్యూస్ తాగడం వల్ల ఇన్‌స్టంట్ ఎనర్జీ లభిస్తుంది. ఆరోగ్యంగా ఉంచుతుంది. అందుకే వేసవిలో దానిమ్మ జ్యూస్ మంచి ప్రత్యామ్నాయం. దానిమ్మ జ్యూస్ తాగిన తరువాత అకారణంగా ఏదీ తినాలన్పించదు. దాంతో బరువు తగ్గేందుకు వీలవుతుంది.

**దానిమ్మ జ్యూస్ ప్రయోజనాలు..**

దానిమ్మ జ్యూస్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. మెటబోలిజంను వేగవంతం చేస్తాయి. శరీరం బరువు తగ్గేందుకు ఉపయోగపడుతుంది.

బరువు తగ్గించేందుకు ప్రయత్నిస్తుంటే..దానిమ్మ జ్యూస్ మంచి ప్రత్యామ్నాయం. బరువు తగ్గించేందుకు అద్భుతంగా ఉపయోగపడుతుంది. ఇందులో తక్కువ కేలరీలు, ఎక్కువ ఫైబర్, పోలీఫెనోల్స్ ఉంటాయి.

దానిమ్మ జ్యూస్‌లో ఫైబర్ చాలా ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఫైబర్ కారణంగా జీర్ణక్రియకు కేలరీలు బర్న్ అయ్యేందుకు ఉపయోగపడుతుంది. మీ ప్రేవుల్ని కూడా ఆరోగ్యంగా ఉంచుతుంది.

## మాట ఇస్తే తప్పని నైజం.. రామరాజ్యమే స్ఫూర్తిదాయకం: సీఎం జగన్



**అమరావతి:** తెలుగు ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకోసం పనిచేసే ఏ ప్రభుత్వానికైనా రామ రాజ్యమే స్ఫూర్తిదాయకం. ప్రతి ఇంటా సంతోషాలు నింపేలా సాగిన రాముడి పాలనే ఉత్తమ మార్గం. మాట ఇస్తే తప్పని నైజం, దానికోసం ఎన్నికష్టాలైనా ఓర్చుకునే తత్వం ఆ శ్రీరాముడి గుణం అని ట్వీట్‌లో పేర్కొన్నారాయన.

అంతకు ముందు ఒక ప్రకటనలో తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేసిన సంగతి తెలిసిందే. "నైతిక, సంఘప్రవర్తనలో ఎన్నటికీ ఆదర్శం. అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు. సీతారాముల దీవెనలతో రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు.

## బోయ, వాల్మీకి లను ఎస్టీ జాబితాలో చేర్చాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలని జీవో నెంబర్ 3కి చట్టబద్ధత కల్పించాలని 50% గిరిజనుల దాటిన ఏజెన్సీ గ్రామాలను 5వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఏపీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో, జెఎసి ఆధ్వర్యంలో రేపు మార్చి 31వ తేదీన మండల కేంద్రాల్లో జరిగే బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ జి య్యామ్మ వలస మండలం రావాడ రాంభద్రపురంలో గిరిజన సంఘం నాయకులు కోరంగ సీతారామ ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా సీతారాం గారు మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ అసెంబ్లీలో బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని తీర్మానం చేసిందని అప్పుడు బిజెపి వైసిపి అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని మళ్లీ ఇప్పుడు వైసీపీ పార్టీ అసెంబ్లీలో తీర్మానం చేసిందని ఇది గిరి జనులకు ద్రోహం చేయడమేనని అన్ని పార్టీలకు బుద్ధి చెప్పాలని అన్నారు బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరిస్తే గిరిజనులకు ఇప్పటికే అందుతున్న రిజర్వేషన్లు ఇతర పథకాలు దూరం అవుతాయని చాలా నష్టపోతామని ఇప్పటికే బాగా అభివృద్ధి చెందిన బోయ వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం వలన మొత్తం ప్రభుత్వ పథకాలు అవకాశాలు, రిజర్వేషన్లు అన్ని వారే పొందుతారని గిరిజనులని మళ్లీ వెనక్కి వేలతారని అన్నారు ఈ తీర్మానానికి వ్యతిరేకంగా జరిగే బంద్ లో గిరిజనులు అంతా పాల్గొవాలని పిలుపునిచ్చారు.

## మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై
## ఏప్రిల్ 5 ఛలో డిల్లీ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న లక్షలాది మంది కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులతో ఛలో ఢల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున విశాఖ కార్మికవర్గం పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు విశాఖ జిల్లా కార్యదర్శి పి. మణి పిలుపునిచ్చారు.

30న మద్దిలపాలెం కళాభారతి దగ్గరలో ఉన్న సిఐటియు జోన్ కార్యాలయం నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. మీ మణి ముఖ్యఅతిథిగా పాల్గొణి బైక్ ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. మద్దిలపాలెం లో ప్రారంభమైన బైక్ ర్యాలీ సత్యం జంక్షన్ ఈనాడు, సీతమ్మదార, హెచ్.బి. కాలనీ మీదుగా వెంకోజి పాలెం, ఎం.వి.పి, పెదవాల్తేరు, రామా టాకీస్ మీదుగా మద్దిలపాలెం చేరుకుంది.

అత్యంత ధనవంతుల్కైన ఆదానీ, అంబానీ వంటి వారి సేవలో మోడీ ప్రభుత్వం మునిగి తేలుతోందని, కార్మికులను యజమానులకు బానిసలు చేసే విధంగా కార్మిక చట్టాల్లో మార్పులు చేసి లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని, ప్రభుత్వరంగ సంస్థలను నాశనం చేస్తోందని, కార్మికుల నియామకాలు, తొలగింపులను యజమానుల ఇష్టా రాజ్యం చేసిందని, సమ్మె, యూనియన్, కనీస వేతనం, పని గంటలు, ఇపిఎఫ్, ఇఎస్ఐ తదితర కార్మిక హక్కులపై దాడి చేస్తోందని, కనీస వేతనం నెలకు రూ.26 వేలు, కనీస పెన్షన్ నెలకు రూ 10 వేలు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, టైమ్‌స్కేల్, డైలీవేజ్, గౌరవ వేతన తదితర కార్మికుల పర్మినెంట్, అందరికీ సామాజిక భద్రత తదితర కోర్కెలపై కార్మికవర్గం పోరాడుతున్నా మోడీ ప్రభుత్వం పెడచెవినపెడుతోందన్నారు. మరోవైపు దేశ సంపదను కార్పొరేట్లకు నేషనల్ మోనటైజేషన్ పైపులైన్ పేరుతో దోచుపెడుతుందన్నారు.

ప్రపంచంలో ఆర్థిక సంక్షోభం కొనసాగుతుంటే భారత్ జిడిపి వృద్ధిరేటు బాగా పుంజుకుంటోందని ప్రచారం చేస్తుంది. నిరుద్యోగం, అధిక ధరలు, పేదరికం, ఆకలి మంటలు దేశాన్ని చుట్టుముట్టాయి. కుబేర కంపెనీలు కట్టే ఆదాయ పన్ను 8 శాతం తగ్గించిన మోడీ ప్రభుత్వం, ఆ భారాలను పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్‌లపై పన్నులు పెంచి ప్రజలపై సంవత్సరానికి మూడున్నర లక్షల కోట్ల .రూ లు భారం ప్రజలపై మోపుతోంది. ఈ ముదనష్టపు విదానాలకు వ్యతిరేకంగా సిఐటియు, ఎఐకెఎస్, వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న లక్షలాదిమందితో ఛలో ఢల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. 2024 ఎన్నికల్లో మోడీ విధానాలను ఓడిరచే విధంగా ఈ ఉద్యమం సాగుతోందన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటి మధురపాలం జోన్ అధ్యక్ష కార్యదర్శులు జే ఆర్ నాయుడు, పి వెంకట్రావు, నాయకులు కే కుమారి అనపర్తి అప్పారావు దల్లి రవి, ఏ సింహాచలం, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా పట్టణంలోని అన్ని రామాలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. పట్టణమంతా రామమయం అయింది. పండితుల మంత్రోచ్చరణల మధ్య మంగళ వాయిద్యాలతో కనుల విందుగా శ్రీ రామచంద్రుని కళ్యాణ వైభోగం జరిగింది. పట్టణ ప్రజలు ఆనందంగా స్వామివారి కల్యాణ మహోత్సవాలను తిలకించి పరవశించారు. పట్టణంలోని చిన బజార్ వద్ద కొలువైన శ్రీ సీతారామ ఆలయములో గురువారం శ్రీరామనవమి సందర్భంగ ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో సిరసపల్లి రమణ గంటాలమ్మ దంపతులిచే శ్రీరామచంద్రమూర్తి సీతాదేవి కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ కళ్యాణానికి కొట్యాడ అప్పలరాజు దేవి కామాక్షి దంపతులు బంగారు మంగళసూత్రం, వెండి పిళ్లేలు, చుట్లు,వెండిజందెములను, పట్టు వస్త్రాలు సమర్పించారు. దాసిరెడ్డి వెంకటేశ్వరరావు కృష్ణవేణి దంపతులు అరకేజీ మంచి ముత్యాల సమర్పించారు.

తిరుమల తిరుపతి దేవస్థానం తీసుకొచ్చిన స్వామివారి ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాలు, ఉత్సవ విగ్రహాలతో పట్టణంలో ఊరేగింపు జరిగింది. ఈ కళ్యాణానికి శ్రీ చాముండేశ్వరి సాంబశివ దేవాలయం నుండి సీతారాములకు పట్టు వస్త్రాలు పూలదండ్రులు సమర్పించారు, శ్రీ కుంచా వారి గౌరీ పరమేశ్వరి దేవస్థానం నుండి సీతారాములకు పట్టు వస్త్రాలు కర్పూరం సమర్పించారు, అనంతరం భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు, కొణితుల నారాయణరావు (మాస్టారు). సత్తివాడ దుర్గారావు, సిరసపల్లి సూరిబాబు, దాసిరెడ్డి వెంకటేశ్వరరావు, శాశ్వత గౌరవ అధ్యక్షులు కొణతాల జగన్నాధర నాయుడు (జగన్)ఉత్సవ కమిటీ అధ్యక్షులు కామధేనువు జగదీశ్వరరావు (శిల్పి), కార్యదర్శి కుంచా చిన్ను, కోశాధికారి పాముల ప్రసాద్, కన్వీనర్ పచ్చర్ల వెంకట అప్పారావు (బాబు). ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణం వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్ల సాంబశివరావు వెంకటరత్నం దంపతులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ కోశాధికారి కర్రి శివ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. గవరపాలెం దెబ్బ వీధిశ్రీ సీతారామ దేవస్థానం నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవంలో కొణతాల రాజాబాబు దంపతులు స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు భక్తులకు విసనకర్రలు, చెరకు రసాలు పంపిణీ చేయడంతో పాటు సుమారు 3000 మందికి అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే చిన్న రామస్వామి కోవెల లో సీతారాముల వారి కళ్యాణ వేడుకలు వైభవంగా జరిగాయి.

## అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న బుడుమూరి



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** శ్రీరామనవమి సందర్భంగా 9 వ వార్డు హనుమంతువాక, పోలీస్ క్వాటర్ విశాలాక్షి నగర్, సింహగిరి కాలనీ లలో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు 9 వ వార్డు ఇంచార్జ్, బుడుమూరి గోవింద్ ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు విచ్చేసి స్వామి వారి విశేష పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం స్వామివారి కళ్యాణం లో పాల్గొని, కుంకుమ పూజ లో పాల్గొన్నారు. మధ్యాహ్నం అన్నదానం లో భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమం లో తూర్పునియోజకవర్గం ఐటీడీపి ఇంచార్జ్ బాదరు బాలరాజు, తూర్పునియోజకవర్గం వాణిద్య విభాగం ఉపాధ్యక్షులు కర్రి వీరుబాబు, నల్ల ఈశ్వరరావు, అనుగుపల్లి ఈశ్వరరావు, మువ్వల శ్రీను, అప్పాజీ, సియ్యాద్రి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఒరియా, బీసీఏ, గిరిజనేతురులకు, గిరిజన ఉపకుల జాబితాలో అసెంబ్లీలో తీర్మానం చేయడం దుర్మార్గం



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** గురువారం అరకు వెళ్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది మీడియా మిత్రులకు నమస్కారములతో ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి చైర్ పర్సన్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి పాచిపెంట శాంత కుమారి మాట్లాడుతూ గతంలో టిడిపి పార్టీ ఇప్పుడు వైఎస్ఆర్సిపి పార్టీ బోయాబెంతు ఒరియా బీసీ.ఏ కులస్తులు గిరిజనేతరులు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందినవారు వీరికి గిరిజన ఉపకుల జాబితాలో చేర్చడానికి టిడిపి పార్టీ గతంలో ఇప్పుడు వైసీపీ పార్టీ అసెంబ్లీలో తీర్మానం చేయడానికి కాంగ్రెస్ పార్టీ నుండితీవ్రంగా ఖండిస్తున్నాము ఈ రెండు పార్టీలు కూడా గిరిజనులకు చాలా మోసం చేస్తున్నాయి గిరిజన ఎమ్మెల్యేలు గిరిజనుల మీద చిత్తశుద్ధి ఉంటే తక్షణమే అసెంబ్లీలో ఏం తీర్మానం పెట్టారో పత్రికా ద్వారా బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నాము ప్రస్తుత గిరిజన ఎంపీపీలు మండల సర్వసభ్య సమావేశం తక్షణం ఏర్పాటు చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని వ్యతిరేకించి గౌరవ ముఖ్యమంత్రి వారికి గిరిజన సంక్షేమ మంత్రి వారికి మరియు గిరిజన ఎమ్మెల్యేలకు ఒత్తిడి తీసుకొచ్చి గిరిజన హక్కులు చట్టాలు కాపాడే బాధ్యత గిరిజన ప్రజాప్రతినిధులు మీద ఉంది అని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాం రేపు జరిగే రాష్ట్రఏజెన్సీ బందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులుగిరిజన సోదర సోదరీమణులు అందరు కూడా విధిగా పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నుండి కోరుచున్నాము ఈ కార్యక్రమంలో పిసిసి డెలికేట్ మెంబర్ పి చిన్న స్వామి డుంబ్రిగుడ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తేడాబారికి భీమారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు శెట్టి రామచంద్ర రావు. శెట్టి. కమలాకర్ రావు పి.మాలతి పి. ధనలక్ష్మి కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరాముని కళ్యాణం మహోత్సవంలో పాల్గొన్న నగర మేయర్ దంపతులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పరమాత్ముని దశావతారాలలో 7వ అవతారమే రామవతారమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం మేయర్ దంపతులు శ్రీరామనవమి సందర్భంగా నగరంలోని పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం వార్త ఆఫీస్ దగ్గర జగదంబ నందు శ్రీ సీతారాముల వారి ఆలయంలో దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, వైఎస్ఆర్సిపి నగర అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం చైర్మన్ కొల్లి సింహాచలం, స్థానిక కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు తో కలిసి సీతారాముల వారికి ప్రత్యేక పూజలు చేసి అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వితరణ చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మహావిష్ణువు దశావతారాలలో ఏడవ అవతారమే రామ అవతారమని ఆ మహా విష్ణువు మానవ రూపంలో రాముడిగా జన్మించాడని రావణ సహనార్థమై మానవునిగా జన్మించాడని కొనియాడారు. త్రేతయుగంలో ఆ మహనీయుడు వసంత రుతువు చైత్ర శుద్ధ నవమి నాడు పునర్వసు నక్షత్రం కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం 12 గంటలకు జన్మించారని ప్రతి సంవత్సరం ఈ రోజునే శ్రీరామనవమి జరుపుకుంటామని తెలిపారు.

రామా అనే రెండు అక్షరాల రమ్యమైన పదం పలకని భారతీయులు ఉండరని తెలిపారు. 14 సంవత్సరాలు వనవాసం అనంతరం రావణాసురుని అంతమొందించి శ్రీరాముడు సతీమతంగా అయోధ్యలో పట్టాభిషేకుడైన రోజు ఇదే అని అంతేకాకుండా కళ్యాణం కూడా అదే రోజు జరిగిందని ప్రజల నమ్మకం అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కడపలోని ఒంటిమిట్ట లో ప్రతి సంవత్సరం ఈ వేడుకలు ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. శ్రీరాముని రాజ్యంలో ప్రజలు సిరిసంపదలతో సుఖసంతోషాలతో ఉన్నారని, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించడం ద్వారా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.

## పనిచేసే ప్రదేశంలో ఉపాధి కూలీలకు సదుపాయాలు కల్పించాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉపాధి కూలీలకు పనిచేసేచోట మంచినీళ్లు ఏర్పాటుచేసి, పనిముట్లు పంపిణీచేయాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది.

పని ప్రాంతంలో దెబ్బతగిలితే ప్రాథమిక చికిత్స చేసేందుకు కిట్స్ కూడా అందుబాటులో ఉంచడంలేదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కె.లోకనాథం పేర్కొన్నారు. ఎండల నుంచి ఉపశమనం పొందేందుకు పరదాలు కూడలేకపోవడం విచారకరమన్నారు. రెండు పూటలా పనిచేసినా కూలి గిట్టడంలేదన్నారు. 2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం వ్యూహాత్మకంగా ఈ పథకాన్ని నాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నది. ఎనిమిదేళ్ళుగా ప్రతి సంవత్సరం ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ వస్తున్నది. ఈ ఏడాది బడ్జెట్‌లో అన్యాయంగా 20 వేల కోట్లను తగ్గించింది. ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించడంతో కూలీలకు పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలో భాగంగా నిధుల కోత పెడుతోంది. ఉపాధి పథకాన్ని రక్షించుకునేందుకు, సౌకర్యాలు, మెరుగైన వేతనాలు సాదించేందుకు కూలీలు ఐక్యంగా పోరాడేందుకు సిద్ధంకావాలన్నారు.

## నేడు చిరు ధాన్యాల మహోత్సవం

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** చిరు ధాన్యాల మహోత్సవాన్ని శుక్ర వారం నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురు వారం ఒక ప్రకటన విడుదల చేశారు. పార్వతీపురం ఐటిడిఎ కార్యాలయ ఆవరణలో చిరు ధాన్యాల మహోత్సవంను నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. చిరు ధాన్యాల మహోత్సవంలో చిరు ధాన్యాలు, విత్తనాలు, చిరు ధాన్యాలతో తయారు చేసిన బిస్కెట్లు, వివిధ రకాల సాంప్రదాయ ఆహార పదార్థాలను ప్రదర్శించడం, విక్రయించడం జరుగుతుందని ఆయన వివరించారు. చిరు ధాన్యాల మహోత్సవం ఉదయం 11 గంటలకు ప్రారంభం అవుతుందని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సరంలో భాగంగా దీనిని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.

## శ్రీక్షేత్రమ్ లో సీతారాములకు పంచామృతాభిషేకాలు



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్ లో కొలువైయున్న అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సీతారాములకు పంచామృతాభిషేకాలు చేసారు. దేవాలయం అర్చకులు చామర్తి శ్రీనివాసరమేష్ ఆచార్యులు, చామర్తి రమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాల నడుమ సీతారాములకు స్నపనము, పంచామృతాభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు చేసారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, నీరజమన్నే తదితరులు పాల్గొన్నారు.

## ఈ దివ్యాంగురాలికి టిఎస్‌పిఎస్‌సి సమాధానం చెప్పాల్సిందేనా..!

టిఎస్‌పిఎస్‌సి పెద్దల నిర్లక్ష్యంతో లక్షలాది నిరుద్యోగుల భవితవ్యం అగమ్యగోచరంగా మారింది. ప్రభుత్వం ఉద్యోగాలు నోటిఫికేషన్ వేయగానే.. కోచింగ్ బాట పట్టారు. అప్పులు తెచ్చి మరి కోచింగ్ తీసుకున్నారు. ఇంటి వద్ద తల్లిదండ్రులు రెక్కలు ముక్కలు చేసుకుని.. కొడుకు కొలువ వస్తుందని ఆశతో డబ్బులు పంపించారు. కానీ టీఎస్పీఎస్సీ వారి ఆశను వమ్ము చేసింది. నిర్లక్ష్యంగా వ్యవహరించి పేపర్ల లీక్ పరోక్షంగా కారణమయింది.

టిఎస్‌పిఎస్‌సి ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉంటే ఇలా జరిగేది కాదని మేధావులు చెబుతున్నారు. ఇంత జరిగినా కూడా టీఎస్పీఎస్సీలో ఓ ఒక్క ఉన్నతాధికారిని సస్పెండ్ కాదు కదా.. బదిలీ కూడా చేయలేకపోయిందని విమర్శలు వస్తున్నాయి.ముఖ్యంగా గ్రూప్-1 ఉద్యోగం కోసం చాలా మంది చిన్న చిన్న ఉద్యోగాలు విడిచిపెట్టి మరి చదివారు. కానీ పేపర్ లీక్ తో పరీక్ష రద్దయింది. దీంతో ఏం చేయాలో తెలియన స్థితిలో ఉన్నారు.

కొత్తగా పరీక్ష ఫీజు తీసుకోకుండానే పరీక్ష నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించినా.. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి రావాలంటే డబ్బులు ఖర్చు పెట్టక తప్పదు. ఛార్జీలకు కూడా డబ్బులు లేని వారు ఉంటారా అని మీరు ప్రశ్నించవచ్చు కానీ.. ఉంటారని మీరు గుర్తుంచుకోవాలి.కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని శాంతినగర్ కాలనీకి చెందిన మల్లయ్య తిరుపతమ్మకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. చిన్న కుమార్తె భవాని దివ్యాంగురాలు.

ఆమె మాట్లాడలేదు. చెవులు కూడా సరిగా వినపడవు అయినా ఆమె డిగ్రి పూర్తి చేసింది. గ్రుప్-1 ప్రిలిమ్స్ రాసి క్వాలిఫై కూడా అయింది. కానీ పరీక్షల రద్దు తీవ్ర ఆవేదనకు గురవుతుంది. తమకు ఉండడానికి ఇల్లు కూడా లేదని వాపోతుంది. మళ్లీ పరీక్ష రాసే స్తోమత తనకు లేదని ఆవేదన వ్యక్తం చేస్తుంది. దాతలు ఆదుకోవాలని కోరుతున్నారు.

# వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం

## ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి బొత్స దంపతులు



**విజయనగరం:** రామతీర్థంలో సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. రాష్ట్ర విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ దంపతులు స్వామి వారి కల్యాణానికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సమర్పించారు. గోటి తో వొలిచిన 28 కేజీల తలంబ్రాలను కల్యాణానికి వినియోగించారు. టిటిడి నుండి, సింహాచలం నుండి విచ్చేసిన వేద పండితుల ఆధ్వర్యంలో కల్యాణం వైభోగంగా జరిగింది. ప్రముఖ పండితులు మైలవరపు శ్రీనివాస రావు వ్యాఖ్యానం ఆద్యంతం సందేశాత్మకంగా నిలిచింది. ఈ కల్యాణోత్సవం లో మంత్రి బొత్స సత్యనారాయణ దంపతులు, వారి కుటుంబ సభ్యులు, నెలిమర్ల శాసన సభ్యులు బడ్డుకొండ అప్పల నాయుడు దంపతులు, పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్ర శేఖర్, ఎం.ఎల్.సి డా.సురేష్ బాబు పాల్గొన్నారు. తొలుత జె.సి. మయూర్ అశోక్, ఆర్.డి.ఓ సూర్య కళ, దేవస్థానం ఈ.ఓ కిశోర్ తదితరులు పూర్ణ కుంభ స్వాగతం పలికి వేదం మంత్రాలతో మంత్రివర్యులు, శాసన సభ్యులను , జిల్లా జడ్జి కల్యాణ చక్రవర్తిని దేవాలయంలో సీతారాముల దర్శనానికి తీసుకు వెళ్ళేరు. అనంతరం కల్యాణ వేదిక వద్ద జరిగిన వేడుకలో పాల్గొన్నారు.

అనంతరం మంత్రి బొత్స సత్యనారాయణ మీడియా తో మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు ఈ ప్రభుత్వం పైనా, రాష్ట్ర ప్రజలందరి పైనా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. పాడి పంటలు సమృద్ధిగా పండి, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, రామతీర్థం మరో భద్రాచలం గా చెప్పుకోవచ్చునని, భద్రాచలంలో మాదిరిగానే ఇక్కడా అలాంటి సంప్రదాయంతో కళ్యాణోత్సవాలు నిర్వహించడం సంతోషాదాయకంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పైడితల్లి దేవస్థానం ఈ.ఓ సుధారాణి, నెల్లిమర్ల మున్సిపల్ కమీషనర్, ఎం.పి.డి.ఓ, తహసీల్దార్, పలు ప్రజా ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# కనువిందుగా శ్రీ రామ కళ్యాణం




**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** చినగదిలి నార్త్ షిరిడి సాయిబాబా ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలు గురువారం అత్యంత వైభవం గా జరిగింది.200 పైగా దంపతులు శ్రీరామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, వైసీపీ నాయకుడు గొలగాని శ్రీనివాసరావు, 12వ వార్డ్ కార్పొరేటర్ రోహిణి ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కల్యాణంలో పాల్గొన్న దంపతులకు, తిలకించడానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ విందు భోజనాన్ని సమకూర్చుంది. ఆలయ కమిటీ చైర్మన్ వానపల్లి అప్పారావు ,ఉత్సవ కమిటి ప్రధాన కర్త బుడ్డిగ సత్యనారాయణ ఆధ్వర్యంలోఆలయ పురోహితులు నగేష్ శర్మ బృందం వేదమంత్రోత్సవాల మధ్య కళ్యాణ వేడుకలు వైభవంగా జరిగాయి. సాయింత్రం శ్రీరామ పట్టాభిషేకం, విగ్రహాలు ఊరేగింపు జరిగాయి.

# అయోధ్యలో శ్రీరామచంద్రుని దర్శించుకున్న ఎంపీ సత్యవతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శ్రీరామనవమి సందర్భంగా అయోధ్యలో వేంచేసి ఉన్న సీతా, లక్ష్మణ, ఆంజనేయ సమేత శ్రీ శ్రీరామచంద్ర ప్రభువులను అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి దర్శించుకున్నారు. అనంతరం మధ్యాహ్నం 12గంటల కు జరిగిన శ్రీరామ జనన ముహూర్త కాలము నందు స్వామికి సమర్పించిన ప్రత్యేక పూజలు మంగళహారతులను దర్శించి ప్రత్యేకంగా నివేదించిన ప్రసాదం తీసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా సర్వ ప్రాణులపైన శ్రీరామచంద్రమూర్తి యొక్క అనుగ్రహం సంపూర్ణంగా ఉండాలని కోరుకుంటున్నాను అని సత్యవతి తెలిపారు .

# ఎమ్మెల్యే రాజాసింగుపై మరో కేసు నమోదు



వివాదాస్పద ఎమ్మెల్యే రాజాసింగ్ కు మరో షాక్ తగిలింది. తరచూ వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచే గోషామహల్ బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ కు శ్రీరామనవమి రోజున ఊహించని షాక్ తగిలింది. ఒకపక్క రాజాసింగ్ శ్రీరామనవమి వేడుకల్లో నిమగ్నమై ఉండగా ఎమ్మెల్యే రాజాసింగ్ పై మరో కేసు నమోదయింది. గతంలోనూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసి జైలుకు వెళ్లి వచ్చిన రాజాసింగ్ పై, మళ్లీ మరొకసారి వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేశారు.

జనవరి 28వ తేదీన ముంబైలో మాట్లాడిన రాజాసింగ్ ఓ సభలో విద్వేష ప్రసంగం చేసినందుకుగాను ఐపిసి సెక్షన్ 153ఏ 1(ఏ) కింద రాజా సింగ్ మీద కేసు నమోదు చేశారు. ముంబైలో రాజసింగ్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు ఆయనకు నోటీసులు ఇచ్చారు. అయితే తెలంగాణ హైకోర్టు ఆయనకు బెయిల్ ఇచ్చే సమయంలో రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయొద్దన్న విషయాన్ని కూడా నోటీసులలో గుర్తు చేశారు. అయితే నోటీసులు ఇచ్చిన పోలీసులు రాజాసింగ్ నిబంధనలను ఉల్లంఘించారని పేర్కొన్నారు. ఈ విషయమై వివరణ ఇవ్వాలని కోరారు.

అయితే ముంబైలో రాజాసింగ్ చేసిన రెచ్చగొట్టే వ్యాఖ్యలపై మంగళహాట్ పోలీసులు కూడా నోటీసులు జారీ చేశారు .ఇక ఆ నోటీసులకు రాజాసింగ్ వివరణ కూడా ఇచ్చారు. ధర్మం కోసం అవసరమైతే జైలుకు వెళ్తానని పేర్కొన్నారు. పోలీసులు కేసును నమోదు చేసినా భయపడేది లేదని తేల్చి చెప్పారు. లవ్ జీహాద్ గురించి మాట్లాడినందుకే పోలీసులు కేసు పెట్టారని రాజా సింగ్ వెల్లడించారు. ధర్మం కోసమే తాను పోరాడుతున్నానని చెప్పిన రాజా సింగ్, దేనికైనా రెడీ అంటూ వ్యాఖ్యలు చేశారు.

కాగా గతంలో ఎమ్మెల్యే రాజాసింగ్ హైదరాబాద్లో కమెడియన్ మునావర్ ఫారుఖీ కార్యక్రమాన్ని నిర్వహించడానికి వీల్లేదని, ఆ షో కు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంపై వ్యాఖ్యలు చేస్తూ రాజాసింగ్ మహమ్మద్ ప్రవక్త గురించి మాట్లాడారు. అయితే రాజాసింగ్ మహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఎంఐఎం నేతలు ఆరోపించారు. పెద్ద ఎత్తున ఆందోళనలు చేశారు. దీంతో రాజాసింగ్ పై నమోదైన కేసులను దృష్టిలో పెట్టుకొని ఆయనపై పిడి యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపించారు. ఆపై గత సంవత్సరం 9వ తేదీన రాజాసింగ్ కు బెయిల్ మంజూరు కాగా ఆయన బయటకు వచ్చారు.

# లారీ ఆటో ప్రమాదంలో మరణించిన గిరిజన కుటుంబాలను ఆదుకున్న యుటిఎఫ్ ఉపాధ్యాయుల సంఘం

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం దేవుకోన పంచాయతీ అంటి వలస గ్రామం లో మరణించిన గిరిజన కుటుంబాలను, అలాగే గాయాలపాలైన గిరిజన కుటుంబాలను గురువారంయు టి ఎఫ్ కొమరాడ మండల శాఖ ఆధ్వర్యంలో ఆర్థికంగా విరాళాలు ఇచ్చి ఆదుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొమరాడ మండల విద్యాశాఖ అధికారి

జె.నారాయణస్వామి చేతుల మీదుగా చనిపోయిన గిరిజన కుటుంబాలకు గాను ఆర్థికంగా విరాళాలు ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా అంటి వలస గ్రామం నుండి పత్రిక విలేకరులతో యు టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మురళీమోహన్ రావు,యం ఈ ఓ జె.నారాయణస్వామి సి ఐ టి యు జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, జిల్లా సహాధ్యక్షులు శ్రీమతి జ్యోతి,కార్యదర్శులు ఎన్.శ్రీనివాసరావు పి.వెంకట్ నాయుడు యు టి ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ,రాష్ట్ర కౌన్సిలర్ పి బి రాయుడు, ఆడిట్ కమిటీ సభ్యులు హేమసుందర్ మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలంలో ఫిబ్రవరి 22వ తేదీన చోళపదం గ్రామ సమీపంలో అంతరాష్ట్ర రహదారి పైన ఆటో లారీ ఢీకొన్న ప్రమాదంలో దేవకోన పంచాయతీ అంటివలస గ్రామానికి చెందిన ఐదుగురు గిరిజన వ్యక్తులు చనిపోవడం జరిగింది చనిపోయిన వారి కుటుంబాలకు ఈ విధంగా విరాళాలుఅందజేశారు.ఊయక వెంకటి కుటుంబానికి 7,000,ఊయక లక్ష్మమ్మ. కుటుంబానికి 7,000, యు. సరసమ్మ కుటుంబానికి 7000,మెల్లిక సారధి కుటుంబానికి ఆయన భర్త కి కళ్ళు కనిపించకపోవడంతో 35 వేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగింది అన్నారు. యం.అమ్మడమ్మ కుటుంబానికి 7,000.కుటుంబాలకు ఆర్థికంగా సహాయం చేయడం జరిగిందని అలాగే అలాగే గాయాలైన అనసూయమ్మ. 2000,సత్యవతి కి 2000లావణ్య కి 2000కమల కి 2,000.కళావతి కి 1,000రామస్వామి. కి 2000.వెంకటేష్ కి 4,000 రూపాయలు కళ్లద్దాలఇచ్చి గిరిజన కుటుంబాలకు సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యు టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మురళిమోహన్ రావు మాట్లాడుతూ అంటి వలస గిరిజన ఆటో బాధితులుగాను కొమరాడ యు టి ఎఫ్ మండల శాఖ ముందుకు వచ్చి ప్రతి ఉపాధ్యాయుని వద్ద నుండి కొంత విరాళాలు సేకరించి వచ్చిన మొత్తాన్ని ఈరోజు అంటి వలస గ్రామస్తులకు ఇవ్వడం జరిగిందని ఇలాంటి విషయంలో గిరిజనులు అన్ని విధాలుగా ఆదుకోవడానికి యు టి ఎఫ్ ముందు ఉంటుందని ఇలాంటి సందర్భంలో అంటి వలస గ్రామానికి అన్ని విధాల ఆదుకోవడానికి పార్వతీపురం మన్యం జిల్లా యు టి ఎఫ్ సంగం ముందుంటుందని పిల్లల చదువు విషయంలో ఇంకేదైనా సమస్యలు మాకు తెలియజేస్తే వెంటనే వాళ్ల సంరక్షణ చర్యలలో భాగంగా మేము ముందుంటామని ఆయన అన్నారు. చనిపోయిన వాళ్ళని తీసుకురాలేము గాని మీ కుటుంబానికి అన్ని విధాలుగా మేము భరోసా గా ఉంటామని ఈ సందర్భంగా ఆయన అన్నారు అలాగే యం ఈ ఓ జె.నారాయణస్వామి మాట్లాడుతూయు టి ఎఫ్ ఉపాధ్యాయుల సంఘం వారు ఉపాధ్యాయులు అందరూ కలిసి ముందుకొచ్చి అంటే వలస గ్రామాన్ని ఆదుకున్న సందర్భంగా యు టి ఎఫ్ కొమరాడ మండల శాఖ కు మరియు యు టి ఎఫ్ జిల్లా సంఘానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు రెడ్డి వేణు మాట్లాడుతూ యుటిఎఫ్ పార్వతిపురం మన్యం జిల్లా సంఘం ఆధ్వర్యంలో గిరిజన కుటుంబాలను ఇలా ఆదుకోవడం చాలా అభినందనీయమని అలాగే ఆ కుటుంబాలకి ఏదైనా అవసరమైతే మేము చూసుకుంటామని చెప్పడం చాలా శుభపరిణామని ఇదే స్ఫూర్తితో అంటి వలస గ్రామాన్ని ఆదుకోవాలని అలాగే మా సిఐటియు జిల్లా మరియు మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రమాదం జరిగి నుండి అన్ని విధాలుగా వైద్యం అందించే విధంగా మా యొక్క సహాయం చేయడం జరిగిందని ఆయన అన్నారు అలాగే సి ఐ టి యు కొమరాడ మండల నాయకులు కొల్లి సాంబ మూర్తి



మాట్లాడుతూ ఇప్పటికే పార్టీలతో సంబంధం లేకుండా కులం మతం అనే తేడా లేకుండా అన్ని పార్టీల నాయకులు ఉపాధ్యాయుల సంఘం... గిరిజన సంఘాలు, సర్పంచులు, ఎంపీటీసీలు అనేక గిరిజన గ్రామాల ప్రజలందరూ కూడా అంటి వలస బాధ్యత గిరిజన కుటుంబాలను ఆదుకునే పరిస్థితి ఉందని అయితే అయితే ఇంత జరుగుతున్న పార్వతీపురం ఐటిడిఎ అధికారులు కనీసం పరామర్శించడానికి రాకపోవడం చాలా అన్యాయమని అలాగే ఇంతవరకు పార్వతీపురం ఐటీడీఏ నుండి ఒక్క రూపాయి కూడా ఎక్స్ గ్రేషియా చెల్లించకపోవడం చాలా అన్యాయమని మరి ఐటిడిఎ గిరిజనులకి భరోసా. భరోసా అంటే ఇదేనా అని తెలియజేయుచున్నాము అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుండి కూడా ఈరోజుకి ఒక్క రూపాయి కూడా చనిపోయిన గిరిజన కుటుంబాలకి ఇచ్చే పరిస్థితి లేదని మరి గిరిజనులకు భరోసా భరోసా అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం మరి గిరిజనులకి ఏం భరోసా ఇస్తుందని కావున వెంటనే అటు రాష్ట్ర ప్రభుత్వం ఇటుఐ టి డి ఎ అధికారులు స్పందించి గిరిజన కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకోవాలని సి ఐ టి యు గిరిజన సంఘ ఆధ్వర్యంలో కోరుతున్నాం. అలాగే ఇప్పటివరకు అంటి వలసి గ్రహమానికి ఆదుకున్న ప్రతి ఒక్కరికి అంటి వలస గ్రామ తరపున సి ఐ టి యు తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయుచున్నాము.

ఇంకా ఈ కార్యక్రమంలో యు టి ఎఫ్ సీనియర్ నాయకులు పి.మురళికృష్ణ, మండల అధ్యక్షులు డి.తిరుపతి మండల ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటరమణ, డి.కృష్ణ, బి.తమ్మయ్య, ఎస్.సీతారాం,వి.శంకరరావు,పి.పకీరు, కె .కామేశ్వర రావు, వి.వసంతనాయుడు, బి.జగన్నాధం మాస్టర్ మరియు మండలంలో గల మిగతా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పెయిందొర పేట రామాలయంలో ఘనంగా శ్రీరామ నవమి ఉత్సవాలు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పెయిందర పేట దూరం వారి వీధిలో గల రామాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు సందర్భంగా భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాయకులు ద్రోణం రాజు. శ్రీవత్సవ గారు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకిలో సీతారాముల్ని ఊరేగించారు. ఊరేగింపులో సేవ గరిడి, వానర సైన్యం వేషాలు, రామ భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఊరేగింపులో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామాలయం వ్యవస్థాపకులు చింతపల్లి శంకర్ రావు, చింతపల్లి. పోతురాజు, చింతపల్లి నూకరాజు, నొల్లు. పోతురాజు, గ్రామ పెద్దలు వైఎస్సార్సీపీ నాయకులు రవీంద్ర భరత్ గారు, వివేకానంద సంస్థ అధ్యక్షులు ఎస్. అప్పారావు పాల్గొన్నారు.

# మన్యం బంద్ ను జయప్రదం చేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ సెంటర్ వద్ద మరియు దేవు కోన పంచాయతీ అంటి వలస గ్రామంలో గురువారం ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘ ఆధ్వర్యంలో బో య్ వాల్మీకులను ఎస్టీలో చేర్చేద్దని కోరుతూ రేపు అనగా శుక్రవారం కొమరాడ మండల కేంద్రంలో జరిగే మన్యం బందును జయప్రదం చేయాలని కోరుతూ బందుకు సంబంధించిన గోడపత్రికలు విడుదల చేసిన అనంతరం ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం నాయకులు ఎం లచ్చుము ఊయక వెంకటేష్ సిఐటియు జిల్లా నాయకులు రెడ్డి వేణు జిల్లా కమిటీ సభ్యులు కొల్లి సాంబమూర్తి మాట్లాడుతూ గత శుక్రవారం ఆంధ్రప్రదేశ్ శాసనసభలో గౌరవనీయులైన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు బోయ వాల్మీకి కులస్తుల్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించిన విషయం చాలా దుర్మార్గమైన చర్యని ఈ విధంగా గాని జరిగితే మన రాష్ట్రంలో ఉన్నటువంటి సుమారుగా 35 లక్షల జనాభా ఉన్న గిరిజన ప్రజలు మరియు గిరిజన యువతి యువకులు ఎంతో నష్టపోతారని కావున వెంటనే ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని దీనిపైన తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈరోజు మన రాష్ట్రంలో కేవలం ఒక కులం ఓట్లు కోసం రాష్ట్రంలో ఉన్న అన్ని గిరిజన తెగలకి అన్యాయం చేయడం అనేది తగదని కేవలం ఒక బోయి వాల్మీకి కులస్తులు మాత్రమే ఈ రాష్ట్రంలో సుమారుగా 40 లక్షల మంది జనాభా ఉన్నారు. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ ప్రకారం గిరిజనులకి 6.5% మాత్రమే ఈరోజు రిజర్వేషన్ ఉందని ఇలాంటి సందర్భంలో జనాభా ప్రకారంగా ఎంతవరకు చాలట్లేదు ఇటువంటి పరిస్థితుల్లో కూడా ఇలా బోయ వాల్మీకి గిరిజన జాబితాలో కలపడం అన్యాయమని .

తెలియజేయుచున్న దీనివల్ల యువతి యువకులు కూడా రాబోయే రోజుల్లో చాలా నష్టపోయే పరిస్థితి కనిపిస్తుందని ఇలాంటి సందర్భంలో జీవో నెంబర్ 3 ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని వన్ బై 70 చట్టం అమలు చేయాలని జీవో నెంబర్ 52 రద్దు చేయాలని నాన్ షెడ్యూల్ గ్రామాలను 5వ షెడ్యూల్ ఏరియాలో చేర్చాలని మన్యంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతులు రద్దు చేయాలని ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి గిరిజన ప్రజలను ఆదుకోవాలని అలా కాకుండా బోయ్ వాల్మీకిలను ఎస్టిలో చేర్చి గిరిజనులకు ఇబ్బంది పెట్టరాదని ఈ యొక్క ఆలోచనలని ఈ రాష్ట్ర ప్రభుత్వం పునరాలచన చేయాలని ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘ ఆధ్వర్యంలో హెచ్చరిస్తూ రేపు అనగా శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా జరిగే మన్యం బందు సందర్భంగా కొమరాడ మండల కేంద్రంలో మన్యం బంద్ జరుగుతుందని కావున ఈ బందుకు గిరిజన ప్రజలు తో పాటు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికులు రైతు సోదరులు కార్మికులు మద్దతుగా పెద్ద ఎత్తున పాల్గొని ఈ బందును జయప్రదం చేయాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో రామారావు రామస్వామి ప్రసాదు నవీన్ రవి సుందర్ రావు రాజు ఉగాది వెంకటరావు దుర్గారావు జనార్ధన పాల్గొన్నారు.

# సీతారాములను దర్శించుకున్న జనసేన నేత పరుచూరి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి,అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ పరుచూరి భాస్కరరావు పట్టణంలోని పలు దేవాలయాల్లో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణం కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్థానిక వేల్పుల వీధి రామాలయం, కోట్నివీధి రామాలయం, చేపల బజారు రామాలయాలలో జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు భాస్కర రావు సాద ర స్వాగతం స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. శాలువాలతో సత్కరించారు. అనకాపల్లి మండలం కొత్తూరు రామాలయం కశింకోట టౌన్ కస్పా వీధి లో గల రామాలయం లో జరిగిన కళ్యాణంలో పాల్గొని సీతారాములను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీలు జనసైనికులు భాస్కరరావు ని సత్కరించారు. పురోహితులు స్వామి వారి తీర్థ ప్రసాదములు అందజేశారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488